


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 26-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 246 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### బల నిరుపణలో

# కుమార విజయం





- 117 మంది ఎమ్మెల్యేల మద్దతు
- బిజెపి సభ్యుల వాకౌట్
- కాంగ్రెస్, జేడీఎస్ సభ్యుల పరస్పర అభినందనలు
- రాజకీయ అనిశ్చితికి తెర
- కర్ణాటక అసెంబ్లీలోని దృశ్యాలు

బెంగళూరు : కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి బల పరీక్షలో విజయం సాధించారు. విధానసౌధలో శుక్రవారం జరిగిన విశ్వాస పరీక్షలో 117 మంది ఎమ్మెల్యేలు కుమారస్వామి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో కాంగ్రెస్-జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం శాసనసభలో బలం నిరూపించుకుంది. తమ ప్రభుత్వం విశ్వాసపరీక్షలో విజయం సాధించడంతో కాంగ్రెస్, జేడీఎస్ సభ్యులు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

కాగా, బలపరీక్షకు ముందే బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా కుమారస్వామి ప్రభుత్వం మ్యాజిక్ ఫిగర్ 111ను దాటేసింది. అంతా అనుకున్నట్టు జరగడంతో కాంగ్రెస్, జేడీఎస్ నాయకత్వం ఊపిరి పీల్చుకుంది. కుమారస్వామి ప్రభుత్వం బలం నిరూపించుకోవడంతో గత కొన్నిరోజులుగా కర్ణాటకలో కొనసాగిన రాజకీయ అనిశ్చితికి తెర పడింది.

సభలో అంతకుముందు విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కన్నడ ప్రజలు ఎవరికీ స్పష్టమైన ఆధిక్యాన్ని ఇవ్వలేదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే కాంగ్రెస్-జేడీఎస్‌లు కలిశాయని కుమారస్వామి చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ వ్యవహరించిందని అన్నారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ కొత్తేమీ కాదని, 2004లో ఇలానే జరిగిందని గుర్తు చేశారు.

### ప్రభుత్వ వైఫల్యంతో

# ఒక్క రోజు దీక్షకు పవన్

**కిడ్నీ వ్యాధులను ఆదుకోవడమే లక్ష్యం .. సిద్ధమవుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్**



శ్రీకాకుళం: కిడ్నీ రోగుల సమస్యలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒక్క రోజు దీక్ష చేపట్టనున్నారు. శుక్రవారం సాయత్రం 5 గంటల నుంచి శనివారం సాయంత్రం 5 గంటల వరకు జనసేనాని దీక్ష చేయనున్నారు. కిడ్నీ బాధితులను ఆదుకోవడంతో ప్రభుత్వం విఫలమైందని పవన్ కల్యాణ్ ఆరోపించారు.

పవన్ కళ్యాణ్ శ్రీకాకుళంలోని కిడ్నీ బాధితుల సమస్యలపై తెలుగుదేశం ప్రభుత్వానికి ఇచ్చిన డెడ్ లైన్ శుక్రవారంతో ముగిసింది. సమస్యపై వెంటనే చంద్రబాబు ప్రభుత్వం స్పందించాలని, 48 గంటల సమయం ఇస్తున్నానని జనసేనాని బుధవారం అల్టిమేటం జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు చంద్రబాబు ప్రభుత్వం స్పందించకపోవడంతో పవన్ ఒక్కరోజు దీక్షకు సిద్ధమయ్యారు.

# బంగ్లా-భారత్‌ల స్నేహం పటిష్ఠం

**సమాజ హితవుకు కృషి చేయండి .. బంగ్లాదేశ్ భవన్‌ను ప్రారంభించిన మోదీ..**



బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంగ్లాదేశ్ భవన్‌ను ప్రారంభించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు మరింత ఇనుమడింపచేసేందుకు సూచనగా.. పశ్చిమ బెంగాల్లోని విశ్వభారతి యూనివర్సిటీ ప్రాంగణంలో బంగ్లాదేశ్ భవన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ భవన్‌లో ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఆ దేశంతో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఓ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. లిబరేషన్ వార్ ఆఫ్ బంగ్లాదేశ్, భారత్-బంగ్లాదేశ్ సంబంధాలను గుర్తు చేసేలా బంగ్లాదేశ్ భవన్‌ను తీర్చిదిద్దారు. దీన్ని తరువాయి 2లో

# కర్ణాటక స్పీకర్‌గా రమేశ్‌కుమార్



బెంగళూరు: కర్ణాటక విధానసభ స్పీకర్‌గా కాంగ్రెస్ నేత రమేశ్ కుమార్ ఎన్నికయ్యారు. సభాపతి ఎన్నికకు జరిగిన పోటీలో భాజపా నేత సురేశ్‌కుమార్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ బోపయ్య ప్రకటించారు. అనంతరం రమేశ్ కుమార్ సభాపతిగా బాధ్యతలు స్వీకరించారు.

కాంగ్రెస్, జేడీఎస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వంలో సభాపతి స్థానానికి కాంగ్రెస్, భాజపాల మధ్య పోటీ ఏర్పడింది. కాంగ్రెస్ తరఫున శ్రీనివాసపురం విధానసభ సభ్యుడు కె.ఆర్.రమేశ్‌కుమార్, భాజపా తరఫున రాజాజీనగర సభ్యుడు ఎస్.సురేశ్‌కుమార్ గురువారం నామినేషన్లు తరువాయి 2లో

# దళారీ వ్యవస్థను అరికడతాం

**పాదయాత్రలో మత్స్యకారులకు జగన్ ఊరట**



ఉంగుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు విశేష స్పందన వస్తోంది. జననేతకు తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు తరలివస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాసంకల్పయాత్ర తరువాయి 2లో

### చంద్రబాబు చేసిన పనితో

# ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తోంది



విశాఖపట్నం: తెలుగు దేశం కాంగ్రెస్‌వైపు అడుగులు వేస్తోందంటున్నారు బీజేపీ ఎంపీ హరిబాబు. విశాఖపట్నంలో మాట్లాడిన ఆయన.. టీడీపీ, చంద్రబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకత నుంచి పుట్టిన టీడీపీ.. అదే పార్టీతో చెట్టా పట్టాలేసుకొని తిరగడం దారుణమన్నారు హరిబాబు. కుమార స్వామి ప్రమాణ స్వీకార సమయంలో జరిగిన పరిణామాలను ప్రజలు గమనించారని.. ఇదంతా చూసి ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తోందన్నారు. దీన్ని ఆయన అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు బీజేపీ ఎంపీ. హరిబాబు.

ప్రధాని మోదీని విమర్శించడానికే..

ఏపీలో టీడీపీ ధర్మపోరాటం పేరుతో సభలు పెడుతోందన్నారు హరిబాబు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి.. ఉద్రిక్తతల వైపు మళ్లించేలా చేస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోదీ గ్రాఫ్ తరువాయి 2లో







### ఆర్డీవో కోర్టులో

# సింహాచలం భూ సమస్య

- పంచ గ్రామాల ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిలో రోడ్లకు బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి
- భీమిలిలో ఎన్‌టిఆర్ గృహాలకు భూములు కేటాయించాలి
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: సింహాచలం ఇనాం భూములు, పంచ గ్రామాల భూములు పెండింగ్‌లో ఉన్నవి ఆర్డీవో కోర్టులో విచారణ నిమిత్తం ఉన్నాయని, కావున లబ్ధిదారులనుండి విజ్ఞాపనలు స్వీకరించాలని, ఏమైనా సమస్యలుంటే తెలపాలని మంత్రి గంటా శ్రీనివాసరావు తరువాయి 2లో

# రమ్‌జాన్ రోజా...పవిత్రతకు..దీక్ష



విజయనగరం: గత ప్రవక్తల , అనునాయులకు ఏవిధంగా ఉపవాసాలు విధించబడ్డాయో అలాగే మీకు కూడా ఈ వ్రతం ఆచరించాలని నిర్ణఇంచామని ఇది అల్లాహ్ ప్రసన్నత కోసం, ఆయన ఆదేశాలమేరకు ఒక నిర్ణీతకాలంలో పాటించాలని ఖురాన్ చెబుతుంది. దీనివల్ల దైవం పట్ల భయభక్తులు, దైవాన్ని ప్రసన్న చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. అయితే వ్యాధిగ్రస్థులు, ప్రయాణాల్లో ఉన్నవారు మొత్తానికి 30 రోజులు పూర్తి చేయాలి. ఇది రమ్‌జాన్ దీక్ష. ఖురాన్ అవతరించిన మాసం కాబట్టి ఇది ఎంతో పవిత్రను సంతరించుకుంది. రుజుమార్గం చూపే, మంచి, చెడ్డలను వేరుచేసే బోధనలు ఖురాన్‌షరీఫ్‌లో ఉంటాయి. రంజామ్ నెలను పాటిచే వారు ఈ మాసమంతా ఉపవాస దీక్ష చేపడుతారు. ఆ నెలలో ఏదో తప్పని పరిస్థిలో రోజా పాటించలేనివారు ఇతర రోజుల్లో ఆ రోజును పూర్తి చేయాలి. నిజంగా వారిలో దైవ భీతి, పాపం పట్ల భయం ఉన్నవారు చేపట్టఇన దీక్షకు ఫలితం తప్పని సరిగా ఉంటుంది. అల్లాహ్ సన్మార్గం చూపేందుకు నిర్ధేశించిన ఈ దీక్షను పాటించిన వారు తమ మరణాంతరం దైవం ముందు సమాధానం చెప్పుకునే అవకాశం వస్తుంది. ఎందుచేతనంటే కర్మ ఫలితాలను, పాపపంకిలమైన ఈ సమాజంలో మన సంచరించే విధానాలు నిజంగా సత్యమార్గంవైపు ఉన్నాయో లేదో కూడా మనకు తెలియదు. కానీ, మనం అనుకున్నదే నిజమని భ్రమించి నడుస్తూపోతాం దానివలన తెలిసో..తెలియకో ఎవరినైనా బాధపెట్టవచ్చు, లేదా మనవలన వారు నష్టపోవచ్చు.. ఈ కరర్మలకు సమాధనం చెప్పాలంటే మనకు మంచి నడత కావాలి. దానిని నిత్యం పాటించాలంటే రమ్‌జాన్‌లాంటి మాసంలో మనం పాటించే నియమనిబంధనలు ఉపకరిస్తాయి. అందుకే ప్రతీ ముసల్మాన్ పవిత్రమైన పరిశుద్ధమైన జీవితాన్ని గడిపేందుకు ఈ దీక్షను చేస్తారు. ప్రతీ కర్మకు దైవానికి సంజాయిషీ ఇవ్వాలంటే ఆ భయభక్తులతోంచిదారివైపు నడవటానికి ప్రయత్నిస్తాడు. దానిఇ దైవ సహకారం అప్పుడేలభిస్తుంది. మానవులను సంస్కరించేందుకు అవతరించిన పవిత్రఖురాన్ షరీఫ్ ఇహపరసౌభాగ్యాలను అందిస్తుంది. మానవీయవిలువలను ప్రభోదించే హదీస్‌ల ద్వారా సంపూర్ణత సిద్ధిస్తుంది. అందుకే ఉపవాసదీక్షను పవిత్రంగా.. మన స్ఫూర్తిగా చేస్తారు. ఆ అవకాశం భగవంతుడు కల్పించిన బహుమానం. ఆర్థిక స్థోమతలేని మసల్మాన్‌ల్లకు కూడా ఇఫ్తార్ విందులో కడుపార భోజనం పెట్టడం పుణ్యానికి ప్రధమసోపానం. కాగా ఉపవాస దీక్ష చేపట్టిన వారి తర్వాత చాలామంది ఇతరపేదలకు కూడా అన్నసమారాధన చేస్తారు. అది వారి ఔన్నత్యానికి నిదర్శనం. అలా గత 40ఏళ్ళుగా విజయనగరం బాబామెట్ట హజరత్ ఖాదర్‌వలీ మహాత్మ వారి దర్బార్ షరీఫ్‌లో వారి ప్రియశిష్యులు ముహమ్మద్ అతావుల్లా షరీఫ్‌షా తాజ్ ఖాదరీ బాబా వారు వారి కుటుంబ సభ్యులు ఈ మాసం అంతా ఇఫ్తార్ విందుతో పాటు అన్న సమారాధన కూడా చేస్తారు. వారిలో దర్బార్ నిర్వాహకులు ఖలీలుల్లా షరీఫ్ కూడా ఈ ప్రత్యేకతను సంతరించుకున్నారు.

## విజయగణపతికి పంచామృతాభిషేకాలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో శుక్రవారం ఉదయం విజయ గణపతికి పంచా మృతాబిషేకాలు నిర్వహించారు. హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని మహాగణపతికి స్నపనం, అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలను దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ గావించారు. ఈ ఉత్సవంలో ఎన్.సి.ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయ పరిపాల నాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జీతాలు వెంటనే చెల్లించాలి

విశాఖపట్నం: విశాఖ జిల్లాలో గల విశాఖ, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు రెవెన్యూ డివిజన్లు మండల తహశీల్దారు కార్యాలయం నందు ప్యూరివేకేషన్ ఎంజాయిమెంట్ సర్వేలో పనిచేస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు గత రెండు నెలలుగా జీతాలు లేకుండా పనిచేస్తున్నారని విశాఖ జిల్లా అధ్యక్షులు పిఎస్ఎన్.అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.శ్రీజన రెవెన్యూ రికార్డులు స్వచ్ఛతీకరణ అనే పైలట్ ప్రాజెక్టు డిజైన్ చేసి అందులో లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తూ ఆర్‌సి నెం.ఎ9/1384/2017 ఫిబ్రవరి 6,2018 ప్రకారం నెలకు రూ.15వేలు జీతం ఇస్తున్నామని చెప్పారన్నారు. ఒక నెల జనవరి మాత్రమే జీతాలు ఇచ్చారని, తరువాత ఇవ్వడం లేదన్నారు. ఇందులో 40-50 వయస్సు గల లైసెన్స్‌డ్ సర్వేయర్లు చాలామంది ఉన్నారన్నారు. వారందరూ జీతాలు మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, కాబట్టి ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జీతాలు చెల్లించేటట్లు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఆర్.ఉమా మహేశ్వరరావు, జిల్లా మెంబర్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



పరవాడ : పరవాడ మండలం వాడచీపురుపల్లి ఆశుపత్రి పరిధిలోని రావాడ శివారు గ్రామం బొట్టవానిపాలెం గ్రామంలో ఆత్మావారి సౌజన్యంతో పశు సంవర్ధక ఆధ్వర్యంలో పరవాడ పశు సంవర్ధక శాఖ అసిస్టంట్ డైరక్టర్,డా.రామకృష్ణ కీర్తి అధ్యక్షతన పశువుల ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అనంతరము ఆయన మాట్లడుతూ 36పశువులకు వివిధ వ్యాధులకు వైద్యం చేశామని అందులో15 లేగదూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడంతో పాటు పాడిరైతులకు మినరల్ మిక్సర్, పలు రకాల మందులు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం అమలు చేసే శాఖలోని పథకాలను వివరించి మమైకం అవ్వాలని కోరారు.ఈ శిబిరంలో లంకెల పాలెం మరియు వాడచీపురు పల్లి పశు వైద్యులు డా.రాంబాబు, డా.సుకన్య, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** | VIZAG ...ahead

Anakapalle 'E' Procurement Tender Notice No.05/2018-19/SE-W/EE-VII/DB/Dt:24-05-2018

| | | | |
|---|---|---|---|
| 01. | Number of Works | : 01 No | |
| 02. | Total (ECV) Value | : Rs.8,83,635.00 | |
| 03. | Down Loading Starting Date | : 25-05-2018 @ | 3.00 PM |
| 04. | Down Loading End Date | : 28-05-2018 @ | 3.00 PM |
| 05. | Last date of submission of Bid | : 28-05-2018 @ | 4.00 PM |
| 06. | Date of opening Tenders | : 28-05-2018 @ | 4.30 PM |

**Note:** For any other details required in respect of above tender notice, please contact **EE-VII** before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in

xx//Sd//xx
Superintending Engineer

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి


## సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

విజయనగరం: ఎన్‌టిఆర్ విద్యోన్నోతి పథకం క్రింద సివిల్స్ పరీక్షలకు ఉచితంగా శిక్షణ తీసుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా బిసి సంక్షేమాధికారిణి కుష్బు కొఠారి తెలిపారు. జిల్లాలో ఉన& విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. 2019 ఆగష్టు 1వ తేదీ నాటికి బిసి అభ్యర్థులు వయస్సు 21-35 ఏళ్ళ లోపు, ఇబిసిలకు 32 ఏళ్ళలోపు వయసు ఉండాలన్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న వారుకూడా దరఖాస్తు చేసుకవచ్చని తెలిపారు. వెరిఫికేషన్ సమయంలో డిగ్రీ ఉత్తీర్ణ పత్రం సమర్పించాలన్నారు. వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించి ఉండరాదన్నారు.

రెండవసారి ఉచిత శిక్షణకు అవకాశం లేదన్నారు. పరీక్షలు ఆన్‌లైన్ విధానం జరుగుతాయని,150 మార్కులులకుగాను 150 నిమిషాల సమయం ఉంటుందని ఆమె తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న దృశ్యం

**- కొత్త జివో సాకుతో మర్రి చెరువులో మట్టి తరలింపు**

**- పట్టించుకోని అధికారులు**



అనకాపల్లి : మండలంలోని కోడూరు పంచా యితీ మర్రిపాలెం గ్రామంలో సర్వే నెంబరు 159లో 15. 10 సెంట్లు విస్తీర్ణంలోని మర్రి చెరువులో మట్టిని కొందరు కొత్త జివో సాకుతో అక్రమంగా తరలిస్తున్నప్పటికీ ఇరిగేషన్ శాఖ అధికారులు గాని, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. గత నాలుగు రోజులుగా చెరువులో నీరు చెట్టు పథకంలో భాగంగా పూడిక తీత పనులు చేపట్టిన అధికార పార్టీ నాయకులు కొంత మట్టిని చెరువు గట్టు పటిష్టానికి ఉపయోగించి మిగిలిన మట్టిని యధేచ్ఛగా బయటకు అమ్ముకుంటున్నారు. వాస్తవానికి నీరు చెట్టు పథకంలో చెరువు గట్లు మరామత్తులను, పూడిక తీతలను ఉపాధి హామీ కూలీల చేత తీయించాల్సి ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా చెరువులో జెసీబీలను ఉపయోగించి పూడికతీతలు తీయించారు. కొద్దిపాటి గట్లను మట్టితో పటిష్టం పరిచినట్లు చూపించి మిగిలిన మట్టిని యధేచ్ఛగా ట్రాక్టర్లు, లారీలతో బయటకు అమ్ముకుంటున్నారు. దీనిపై గ్రామస్థులు ప్రశ్నిస్తే రైతుల పొలాలకు తరలిస్తున్నామని ఒకసారి, మట్టి తరలింపునకు ఇరిగేషన్ శాఖకు చలాన సొమ్ము చెల్లించామని ఎక్కడికైనా మట్టి తరలించుకునే హక్కు తమకు ఉందని తెలిపారు. అయితే వాస్తవానికి ఇరిగేషన్ శాఖకు మట్టి తరలింపు చలానా సొమ్ము చెల్లించిన నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో, రెవెన్యూ అధికారుల సమక్షంలో క్యూబిక్ మీటర్ల సంఖ్యను అనుసరించి మట్టి తరలించాల్సిన ఉంటుంది. కాని మర్రి చెరువులో అటు ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో, రెవెన్యూ అధికారుల సమక్షంలో క్యూబిక్ మీటర్ల సంఖ్యను అనుసరించి మట్టి తరలించాల్సి ఉంటుంది. కాని మర్రి చెరువులో అటు ఇరిగేషన్ శాఖ అధికారులు గాని, రెవెన్యూ అధికారులు గాని లేకపోవడంతో మట్టి తరలింపుపై అధికారులకు ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఇరిగేషన్ శాఖ ఎఇ జ్యోతిబాబును సంప్రదించగా ప్రతీ చెరువును తాము పరిశీలించాల్సిన అవసరం లేదని ఎంత మట్టి కావాలో వాళ్లే తవ్వుకుంటారని క్యూబిక్ మీటర్ల చొప్పున ప్రతి చెరువుకు ఎంత తవ్వారో చూడాల్సిన అవసరం లేదని బదులివ్వడంతో గ్రామస్తులు అవాక్కు అయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జివోను అనుసరించి చెరువులో ఇసుక, మట్టికి సినరేజ్ చార్జీలు చెల్లించనవసరం లేదని, సొంత ఖర్చుతో రైతుల పొలాలకు తరలించుకుపోవచ్చునని దీనిని ఎవరూ అడ్డుకునే హక్కులేదని సర్పంచ్ ప్రేమ్‌కుమార్ తెలపడం విశేషం. దీనిని బట్టి అధికార పార్టీ నాయకుల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం జివోలు తీసుకువచ్చిందని మట్టి పేరుతో కోట్లు గొల్లగొడుతున్నారని గ్రామస్తులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. జివో రాకముందే చెరువు పనులు ప్రారంభించిన నేపద్యంలో చెరువులో మట్టి తవ్వకాల్లో చోటు చేసుకున్న అక్రమాలపై తక్షణమే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు దృష్టిసారించి తరలింపునకు తావ్వించిన ఇరిగేషన్, రెవెన్యూ అదికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కోడూరు విఆర్వో వివరణ.... మర్రి చెరువులో జరుగుతున్న పనులకు సంబంధించి వర్క్ ఆర్డర్ ఉందని మట్టి తరలింపుకు 20 వేల రూపాయలు చలానా చెల్లించామని కొంతమంది తెలుపుతున్నప్పటకీ దానికి సంభందించిన చలానా వివరాలుగాని, వర్క్ ఆర్డర్ గాని మాకు చూపించలేదు. బయటకు మట్టి తరలింపుకు తాము అడ్డుకున్నామని అయినప్పటికీ మేము లేని సమయంలో అక్రమంగా తరలిస్తున్నారని, దీనిపై వర్క్ ఆర్డర్‌కు సంబంధించి పంచాయితీ సభ్యులను వివరణ కోరుతామని తెలిపారు.

## రేషన్‌డిపో డీలర్‌పై 6ఎ కేసు నమోదు



అచ్యుతాపురం: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న దొప్పెర్ల పంచాయితీ శివారు తమ్మయపేటకు చెందిన రేషన్‌డిపో 37 డీలర్‌పై రెవెన్యూ అధికారులు 6ఎ కేసు నమోదు చేశారు. మండలంలోని రేషన్‌డిపో 37 డీలర్ శుక్రవారం మధ్యాహ్నం రేషన్ సరుకులను అక్రమంగా తరలిస్తుండగా స్థానికులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ విజయలక్ష్మి, విఆర్‌వో, గ్రామస్తులు, తలయారీ సమక్షంలో రేషన్ డిపో 37 డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేశారు.

మొదటి పేజీ తరువాయి

## బంగ్లా-భారత్‌ల స్నేహం పటిష్ఠం

నిర్మించేందుకు రూ.25 కోట్లు ఖర్చుకాగా... ఈ మొత్తాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వమే భరించడం విశేషం. మ్యూజియం పరిసరాల నిర్వహణ కోసం మరో రూ.10 కోట్లు ఇవ్వనున్నారు.

విద్యార్థులు సమాజ హితానికి కృషి చేయాలని విశ్వభారతి విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ విశ్వవిద్యాలయం 49వ స్నాతకోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో శాంతినికేతన్ పరిసరాల్లో ఉన్న 100 గ్రామాలను స్వయం సమృద్ధం చేయాలని కోరారు.

ఆయనతోపాటు బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ పాల్గొన్నారు. 2021లో విశ్వభారతి విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు జరుగుతాయని, అప్పటికి ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. శాంతినికేతన్ పరిసరాల్లోని 100 గ్రామాల ప్రజలకు విద్యుత్తు కనెక్షన్ ఉండాలని, ప్రతి కుటుంబానికీ వంట గ్యాస్ కనెక్షన్ ఉండాలని, ప్రతి బిడ్డకూ వ్యాక్సినేషన్ జరగాలని, డిజిటల్ ఫారాలను గ్రామీణులు నింపగలగాలని, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉండాలని దీని కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు.

బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని మోదీ ప్రస్తావిస్తూ ఓ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రెండు దేశాల ప్రధాన మంత్రులు పాల్గొనడం అత్యంత అరుదైన విషయమని చెప్పారు.

సాహిత్యంలో నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్‌లో విశ్వభారతి కళాశాలను 1921 డిసెంబరులో ప్రారంభించారు. 1913లో నోబెల్ బహుమతి క్రింద వచ్చిన సొమ్మును ఈ కళాశాల ఏర్పాటుకు వినియోగించారు.

## చంద్రబాబు చేసిన పనితో ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తోంది

తగ్గుతుంది అనేది కేవలం భ్రమేనన్నారు బీజేపీ ఎంపీ. 2019 ఎన్నికల్లో కూడా ఎన్డీయే గెలిచి మళ్లీ ఆయనే ప్రధానమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. విభజన చట్టంలోని 85శాతం అంశాలను నెరవేర్చామని.. కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. విశాఖకు రైల్వేజోన్, కడప ఉక్కు కర్మాగారం విషయంలోనూ సానుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు.

## దళారీ వ్యవస్థను అరికడతాం

171వరోజు పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్.. పెదకాపవరం గ్రామ శివారులో రొయ్యల చెరువు క్షేత్రాన్ని సందర్శించారు. రొయ్యల చెరువులో చేపలు, రొయ్యలకు మేత వేసి స్వయంగా జననేత వైఎస్ జగన్.. వల వేయడంతో చేపలు, రొయ్యలు పట్టడం ఎలాగో వారిని అడిగి తెలుసుకున్నారు. రొయ్యలు, చేపల ధరలు ఎందుకు పడిపోతున్నాయో రైతులు ప్రతిపక్షనేతకు వివరించారు.

తమను దళారులు ఏ విధంగా దోచుకుంటున్నది ఆక్వా రైతులు వైఎస్ జగన్‌కు వివరించారు. వ్యాపారులు సిండికేట్ అయ్యి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. ఈ సిండికేట్‌లో ప్రధాన భాగస్వామి అధికార పార్టీకి చెందిన నేత చింతమనేని ప్రభాకర్ అని వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. జననేత వారికి ధైర్యం చెప్పి, మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తామని.. రైతులు గిట్టుబాటు ధర వచ్చేవరకు తమ పంటను కోల్డ్ స్టోరేజ్ లో దాచుకోవచ్చని చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్తు చార్జీలు 4.75 పైసలు నుండి 1.50 పైసలు వరకు తగ్గిస్తామని హామీ ఇచ్చారు.

రైతు రుణ మాఫీ జరగలేదని పెదకాపవరం వద్ద కటారి కనక దుర్గ అనే మహిళ వైఎస్ జగన్‌ను కలుసుకుని.. తమ బాధ వివరించారు. లక్ష రూపాయల పంట రుణం తీసుకుని ప్రతి ఏటా వడ్డీ చెలిస్తున్నామని జగన్‌కి ఆ కుటుంబం వివరించింది. వైఎస్సార్ ప్రభుత్వంలో రుణ మాఫీ అయ్యిందని.. ఈ ప్రభుత్వంలో అసలు మాఫీ ఊసేలేదని వాపోయారు.

## కర్ణాటక స్పీకర్‌గా రమేశ్‌కుమార్

సమర్పించారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం విధానసభ ప్రారంభమైన తర్వాత స్పీకర్ ఎన్నిక చేపట్టారు. అయితే చివరి నిమిషంలో భాజపా వెనక్కితగ్గడంతో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వం సభలో బలనిరూపణ చేసుకుంది. ఈ కూటమికి సంఖ్యాబలం ఉండటంతో విశ్వాసపరీక్షలో విజయం లాంఛనమే అయింది. స్పీకర్ పదవి గౌరవం నిలబెట్టేందుకే.. ఏకగ్రీవంగా ఎన్నికైన స్పీకర్ రమేశ్‌కుమార్‌కు భాజపా శాసనసభా పక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప అభినందనలు తెలిపారు. స్పీకర్ పదవికున్న గౌరవం నిలబెట్టేందుకే ఏకగ్రీవం చేయాలనుకున్నామని అన్నారు. అందుకే చివరి నిమిషంలో స్పీకర్ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు.

## ఆర్డీవో కోర్టులో సింహాచలం భూ సమస్య

పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా జాయింట్ కలక్టర్ జి. సృజన, ఆర్డీవో గోవిందరాజులు, ఎన్‌హెచ్ఐ పిడి, గృహ నిర్మాణ సంస్థ పీ.డీ., తహశీల్దార్లు, ఇనాం డీ.టీ. స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమస్యలను పరిష్కరిస్తూ ప్రణాళికలు రూపొంచాలని తెలిపారు.

సింహాచలం భూముల విషయాన్ని తమ ప్రభుత్వం విశాఖపట్నంలో జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ప్రకటించడం జరిగిందని అన్నారు. ఇది కోర్టు పరిధిలో ఉన్నందున తాము ఈ విషయాన్ని ఎటూ తేల్చలేకపోయామని అన్నారు. ఇటీవల హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను విడుదల చేసిన సందర్భంగా ఆర్డీవో విచారణ జరిపించాలని ఆదేశించారు. పంచ గ్రామాల సమస్యలు ఒక చక్కటి పరిష్కారాన్ని చూపించాలని ఆర్డీవో గోవిందరాజులును ఆదేశించారు. చట్టబద్ధమైన న్యాయం చేయాలని సూచించారు. ఊరడింపుగా అనకాపల్లి - ఆనందపురం జాతీయ రహదారిని ఆనుకుని బ్రిడ్జిలు, రోడ్లు శరవేగంగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ఐ పీ.డీ.ని ఆదేశించారు. ప్రత్యేకించి రేవిడి - పద్మనాభం సరిహద్దులో గల మహారాజుపేట పంచాయితీని ఆనుకుని బ్రిడ్జి రోడ్డు చూపాలని ఆదేశించారు. రోడ్డు వెడల్పు లేదా బ్రిడ్జి నిర్మాణంలో తమ భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని, నష్ట పరిహారం పెంచే అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. జీమిలి నియోజకవర్గంలో ఎన్టీఆర్ గృహాలకు భూమిని కేటాయించాలని , అందుకు ఆలస్యం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరిత గతిన భూములు కేటాయించి గృహ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని గృహ నిర్మాణ సంస్థ పి.డి.ని ఆదేశించారు.

## కోహ్లీ కూడా మనిషే... యంత్రం కాదు



దిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీని మరోసారి టీమిండియా కోచ్ రవిశాస్త్రి వెనకేసుకొచ్చాడు. మెడ గాయం కారణంగా కోహ్లీ కౌంటీ క్రికెట్‌కు దూరమయ్యాడు. దీంతో కౌంటీ క్రికెట్ ఆడేందుకు కోహ్లీతో ఒప్పందం చేసుకున్న సర్రే క్రికెట్ క్లబ్ తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రవిశాస్త్రి మాట్లాడుతూ... కోహ్లీ ఏమీ యంత్రం కాదు, అతడు కూడా మనిషే, విశ్రాంతి అవసరం అని ఘాటుగా బదులిచ్చాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కి నాయకత్వం వహించిన కోహ్లీ ఆఖరి మ్యాచ్‌లో మెడకు గాయమైంది. వైద్య పరీక్షల అనంతరం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీంతో అతడు ఇంగ్లాండ్ పర్యటనకు ముందు సన్నాహకంగా కౌంటీ క్రికెట్ ఆడాలనుకున్న కోహ్లీకి నిరాశ ఎదురైంది.

తాజాగా రవిశాస్త్రి మాట్లాడుతూ... కోహ్లీ ఏమీ యంత్రం కాదు. అతడు కూడా మనిషే. అతనేమి టాప్ డాగ్ (ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాళ్లను ఇలా పిలుస్తుంటారు) కాదు. కోహ్లీకి వెనుక రాకెట్ కట్టి మైదానంలోకి పంపించలేం కదా. అతనికి విశ్రాంతి అవసరమే. టాప్ డాగ్‌లకు సైతం రాకెట్ కట్టి ఆడించలేం అని శాస్త్రి కాస్త సహనంగానే మాట్లాడాడు. ఐపీఎల్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహించిన ఇంగ్లాండ్ ఆటగాడు మొయిన్ అలీ ఇటీవల కోహ్లీ గురించి మాట్లాడుతూ అతనో టాప్ డాగ్ అని ప్రశంసించిన విషయం తెలిసిందే.

కోహ్లీ ఇక బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో పునరావాస కార్యక్రమంలో పాల్గొంటాడు. జూన్ 15న బెంగళూరులోని ఎన్‌సీఏలో కోహ్లీకి ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహిస్తారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటన నాటికి కోహ్లీ ఫిట్‌నెస్ సాధిస్తాడని వైద్య బృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఎన్టీఆర్ విగ్రహానికి తుది మెరుగులు

## మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల కీ.శే. నందమూరి తారకరామారావు విగ్రహము యొక్క రూపురేఖలు చుక్క సన్యాశిరావు అర్థిక సహయంతో మార్చబడినవి అని పరవాడ మండల ప్రధాన కార్యదర్శి పైల రామచంద్రరావు తెలియపరిచారు. శుక్రవారము అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ పరవాడలో గల కీ.శే. నందమూరి తారకరామారావు యొక్క విగ్రహానికి గల స్టైరికేస్, రైలింగ్ మరియు వెయింటింగ్ సుమారు లక్ష రూపాయలుకు పైగా ఖర్చు అయినవి అని, ఈ ఖర్చు మొత్తము పరవాడ టిడిపి నాయకుడు చుక్క సన్యాశిరావు అర్థిక సహయంతో నందమూరి తారక రామారావు విగ్రహనికి రూపురేఖలు మార్చామని మండల టీడిపి ప్రధాన కార్యదర్శి పైల రామచంద్రరావు తెలియపరిచారు. టిడిపి హయంలో పరవాడ అభివృద్ధి పధంలో నడుస్తుంది అని, మాకు ఇంతటి సహాయ సహకరాలు అందిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యారాయణ మూర్తి, జడ్పిటీసీ పైల జగన్నాధ రావు, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, పెందుర్తి నియోజకవర్గ ఇన్ చార్జ్ బండారు అప్పలనాయుడు మరియు పరవాడ టిడిపి నాయకులయిన చుక్క సన్యాశిరావు కృతజ్ఞతలు తెలియపరిచామని విజయభాను ప్రతినిధితో పైల రామచంద్రరావు అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా బండారు సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్యేగా మరియు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవడము తధ్యము అని మండల ప్రధాన కార్యదర్శి పైల రామచంద్ర రావు తెలియపరిచారు.

# అధికారులతో పలు సమస్యల పై సమావేశం



భీమునిపట్నం : మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఈ రోజు విశాఖపట్నం సర్క్యూట్ హౌస్ లో భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఇనాం భూములు సమస్య పై, జాతీయ రహదారి విస్తరణ పనులు మరియు రూరల్ మరియు అర్బన్ హౌసింగ్ పై సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జి శ్రీ విజయ్ బాబు, మాజీ మంత్రి అప్పలనరసిహరాజు, జేసీ సృజన, హౌసింగ్ పీడీ, తహశీల్దార్లు, హౌసింగ్ ఈఈ, డిఈ లు టి.డి.పి.నాయుకులు గాడు వెంకటప్పడు, మణిశంకర్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, భీమిలి తగరపువలస డివిజన్ టి.డి.పి.అద్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్,యరబాల. అనీల్ ప్రసాద్, తదితరులు పాలుగున్నారు.

# నాలుగేళ్ల మోడీ పాలన స్వర్ణ యుగమే

## లోక్‌సభ సభ్యుడు ఎంపీ డాక్టర్ కె. హరిబాబు



విశాఖపట్నం : భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఏర్పడిన పాలనలో ప్రస్తుతం జరుగుతున్న భారతీయ జనతా పార్టీ (నరేంద్ర మోడీ) పాలన స్వర్ణ యుగం లాంటిదని విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు ఎంపీ డాక్టర్ కె. హరిబాబు తెలియజేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలన ఆరంభమై నాలగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రవేశ పెట్టిన పధకాలు శభ ఫలితాలను ఇచ్చాయన్నారు. జనధన్ ఖాతాల ద్వారా దేశంలోని ప్రతీ ఒక్కరికీ ఉచిత బ్యాంకు ఖాతాలు లభించాయన్నారు. భేటీ బచావ్, భేటీ పడావ్ లాంటి కార్యక్రమాలతో పాటు, నల్ల ధనాన్ని అరికట్టే విధంగా పెద్ద నోట్ల రద్దు, తదితర పధకాలు సత్ఫాలితాలనిచ్చాయన్నారు.

ఇక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజనకు ముందు ఏ రాజకీయ పార్టీ కూడా ఆంధ్రకు ఏమి కావాలి అనే విషయాన్ని అడగలేదని, ప్రత్యేక హోదా కూడా కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ఆనాడు రాజ్య సభలో అడిగిందన్నారు. ఇప్పుడు తెలుగుదేశం, వై ఎస్ ఆర్ కాంగ్రెస్, జనసేన, వామపక్షాలు తదితర నేతలు తామే ఈ ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చినట్టు ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీని ప్రజల్లో బద్నాం చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నాయన్నారు.

విభజన హామీల్లో కేవలం రెండు అంశాలు మినహా అన్నింటినీ భారతీయ జనతా పార్టీ నెరవేర్చిందనీ, వీటిల్లో ప్రత్యేక హోదా అంశం ద్వారా లభించే ఆర్థిక లోటు మొత్తాన్ని రాష్ట్రానికి అందించే ఏర్పాటు చేశామన్నారు. ఇక జాతీయ విద్య సంస్థలను ఇప్పటికే ఆంధ్రాకి ఇచ్చామని, కేవం గిరిజన యూనివర్సిటీ మాత్రమే మిగిలి ఉందన్నారు, ఆంధ్రాకి కాంగ్రెస్ చేసిన ద్రోహం ఎవ్వరూ చేయలేదన్నారు. చట్టంలో చేర్చిన అన్ని హామీలను చూద్దాం, పరిశీలించండి అని మాత్రం రాసిందన్నారు.

బీజేపీ అధికారంలోకి వచ్చాక, వాటన్నింటినీ తిరిగి మార్చి అమలు చేసిందన్నారు. వీటన్నింటిలోకి మొదటగా పోలవరం ముంపు మండలాలను ఆంధ్రలో చేర్చామన్నారు. ఇక చట్టంలో లేని విద్య సంస్థల్ని నాలుగింటిని కూడా ఇచ్చామన్నారు.

# తగరపువలసలో అన్న క్యాంటీన్ పనులు అడ్డగింత

భీమునిపట్నం : తగరపువలస పెట్రోల్ బంక్ ఎదురుగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ పనులను ఐఎన్ టియుసి, కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు అడ్డగించారు. విషయం తెలుసుకున్న టీడీపీ, టిఎన్ టియుసి నాయకుల వచ్చి మాట్లాడడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పేదలకు అతి తక్కువ ఖరీదు తో అన్న క్యాంటీన్ లో భోజనం,అల్పాహారం దొరుకుతుందని, అలాంటిది రాజకీయ కక్షతో ఈ విధంగా అడ్డుకోవడం తగదని టీడీపీ నాయకులు రవ్వ వెంకటరావు, కొప్పలకృష్ణ, తమ్మిన సూరిబాబు లు అడిగారు. అంతే కాదు ఈ స్థలం జ్యూట్ మిల్ స్థలం అని అన్నారు. ఐఎన్ టియుసి అధ్యక్షుడు జీరు వెంకటరెడ్డి వారి మాటలకు జ్యూట్ మిల్ యజమాని కార్మికుల కు చాలా బకాయిలు చెల్లించాలని ఆ బకాయిలు చెల్లించే వరకూ ఈ స్థలంపై కార్మికుల కే హక్కు ఉందని తెలిపారు.

కాంగ్రెస్ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు దల్లి అప్పలరెడ్డి నెల రోజుల్లో కార్మికుల సమస్యను పరిష్కారం చేస్తామని మంత్రి చెప్పారని సమస్య పరిష్కారం అయ్యేవరకు ఈ క్యాంటీన్ కట్ట వద్దని వాగ్ వివాదంకు దిగారు.

ఇదంతా చూసిన పట్టణ ప్రణాళిక అధికారి ఖ్వాజా మెహబూబ్ జాన్,శానిటరీ ఇన్ స్పెక్టర్ రవికుమార్, ఏఇ ఈశ్వర్రావు లు జివిఎంసి కమీషనర్ ఆదేశాలననుసరించి అన్న క్యాంటీన్ పనులు చేపడుతున్నామని...

ఆయన వద్దంటే తప్ప పనులు ఆపమని హెచ్చరించారు. దాంతో గొడవ సద్దుమణిగింది.

# గీతం ఎమ్మెస్సీ కోర్సుల అడ్మిషన్ల కౌన్సిలింగ్




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సీ కోర్సులకు 2018 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభం అయింది.ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయో ఇన్ఫర్మేటిక్స్, ఎలక్ట్రానిక్ సైన్స్,డేటా సైన్స్ కోర్సులతో పాటు మూడేళ్ల కాల వ్యవధి గల ఎంసిఎ కోర్సుకు జాతీయ స్థాయిలో గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ (జీశాట్-2018) ప్రవేశ పరీక్ష నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

ప్రవేశ పరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంకు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రవేశ పరీక్షలో ర్యాంకు సాధించిన పలువురు విద్యార్థులకు గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్‌రావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌గోపాల్, కె.సురేష్ కుమార్, ఎన్. శ్రీనివాసు తదితరులు ప్రవేశ ధృవీకరణ పత్రాలను అందజేశారు.

# జూన్ 5న సింహాచలం శ్రీ పైడితల్లమ్మ పండుగమహోత్సవం

సింహాచలం : శ్రీ సింహాద్రి అప్పన్న సోదరి అయినటు వంటి శ్రీ పైడితల్లమ్మ పండగ మహోత్సవం ను జూన్ 5 వ తారీకున జరుపు టకు నిన్న దేవస్థానం నృసింహాసదన్ లో దేవస్థానం ఏర్పాటుచేసిన సమవేశం లో అమ్మ వారి పూజారులు గ్రామపెద్దలు ప్రజలు హాజరై 5 వ తారీకున జరుపుటకు నిర్ణయించారు. 26 న సత్తమ్మ పండగ చాటింపు 27 ఆదివారం సత్తమ్మ పండగ మద్యాన్నం 12 గం లకి అనుపు 27 సాయంత్రం పైడితల్లమ్మ పండగ చాటింపు 28 న శ్రీ పైడితల్లమ్మ ముత్యాలమ్మవారు దేవర తెచ్చుట 29 శ్రీ ముత్యాలమ్మ పండగ అనుపు 30 వ తారీకు బుదవారం నుండి గటములు తిరుగుట 4 వ తారీకున తోలేలు ఉత్సవం 5 న మంగళవరం శ్రీ శ్రీ శ్రీ పైడి తలమ్మ పండగ ఉత్సవం జరుగునని తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీలో సాధారణ సమావేశం

భీమునిపట్నం : వ్యవసాయ మార్కెట్ కమిటీ సాదరణ సమావేశం అద్యక్షులు కోరాడ నాగభూషణరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో 2017-18 సంవత్సరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ ఫీజు టార్గెట్ 1.55 కోట్ల కు గాను 2.01 కోట్ల వసూలు అయిందని 130 శాతం అధిగ మించిందని. 2018-19 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల తో పాటు భీమునిపట్నం లో వర్తకులకు ఈ పరిమిట్ విధానమును జూన్ ఒకటి నుంచి అమలు చేస్తున్నట్టు కోరాడ నాగ భూషణరావు అన్నారు. తగరపువలస సెంటర్ లో కొత్త గా రైతు బజార్ నిర్మాణానికి తగిన ప్రతి పాదనలు మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు ద్వారా ప్రభుత్వానికి తగిన ప్రతి పాదనలు ఇవ్వడానికి ఈ సమావేశం లో తీర్మానించారు.

# ఏయూను సందర్శించిన సింగపూర్ బృందం

## ఐటి, ఇంక్యుబేషన్ కేంద్రాలపై ఆసక్తి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సింగపూర్‌కు చెందిన ప్రతినిధుల బృందం గురువారం రాత్రి సందర్శించింది. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావుతో వీరు సమావేశమయ్యారు. సింగపూర్‌కు చెందిన నాన్‌యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టియూ) చైర్మన్ ఇంద్రజిత్ సింగ్ ధరివాలా, డైరెక్టర్ డాక్టర్ లిన్‌జిల్, గోవింద హోల్డింగ్స్ లిమిటెడ్ ఎండి ఆనంద్ గోవిందలారితో పాటు మరో ఇద్దరు సింపూర్ ప్రతినిధులు ఏయూ ను సందర్శించారు. వర్సిటీతో భవిష్యత్తులో ఐటి, ఇంక్యుబేషన్ కేంద్రం సంబంధిత అంశాలలో పనిచేయడానికి ఆసక్తి చూపారు.

వర్సిటీ సామర్థ్యాలను, ప్రత్యేకతను రిజిస్ట్రార్ సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. వర్సిటీ క్యాంపస్, వసతులను పరిశీలించిన సింగపూర్ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకోవాలని, తదను గుణంగా విశ్వవిద్యాలయం ఎంఓయూ చేసుకోవడం జరుగుతుందన్నారు. వర్సిటీ తరపున సింగపూర్ ప్రతినిధి బృందాన్ని రిజిస్ట్రార్ సత్కరించారు.

# బడిబయట పిల్లలందరను బడిలోకి తీసుకురావాలి

## రాష్ట్ర మానవ వనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం: బడిబయట పిల్లలందరను బడిలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 'జ్ఞానధార' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేయనున్నట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖా మాత్యులు గంటా శ్రీనివాసరావు వివరించారు. శుక్రవారం స్థానిక హోటల్ నందు నిర్వహించిన ఒక కార్యక్రమంలో మంత్రి జ్ఞానధార పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జ్ఞానధార కార్యక్రమము పిల్లల కోసం రూపొందించిన మంచి కార్యక్రమ మన్నారు. సాంఘీక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మరియు విద్యాశాఖలు సంయుక్తంగా మే 28 నుండి జూన్ 9వతేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడం జరుగుతుంది. వేసవిలో నిర్వహించే కార్యక్రమంలో 5 నుండి 6 మరియు 9 నుండి 10 క్లాసులకు వెళ్లేవారిలో డ్రాపౌట్స్ వుంటున్నారని, వారి కోసం రెసిడెన్షియల్ మోడ్‌లో జ్ఞానధార కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండల కేంద్రంలో వెయ్యిమందికి పైగా పిల్లలకు నిర్వహించే విధంగా 5 ప్రభుత్వ శాఖల సహకారంతో రూపొందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి టీచర్లను గుర్తించి వారితో చెప్పించడం జరుగుతుందని, కల్చరల్ ప్రోగ్రామ్‌లు, యోగా, మెడిటేషన్ వంటివి కూడా విద్యార్థు లకు నేర్పించడం జరుగు తుందన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను ఈ కార్యక్రమానికి పంపి డ్రాపౌట్స్ లేకుండగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్లు దుక్కపాటి మధుసూదనరావు పాల్గొన్నారు.

# భీమిలి డివిజన్ టి.డి.పి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా నరేంద్ర కుమార్



**భీమునిపట్నం భీమిలి డివిజన్ టి.డి.పి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా గొలగాని నరేంద్ర కుమార్ కు నియామక పత్రంను మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జి విజయ్ బాబు, మాజీ ఎంపిపి కోరాడ రాజబాబు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.**

# దయాల్‌నగర్ కాలనీని మరింత ఆకర్షణీయంగా రూపొందించండి

- దయాల్ నగర్, విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీల సందర్శన - పార్కుగా రూపొందిన దయాల్‌నగర్ ఖాళీ స్థలం
- స్మార్ట్‌వాటర్ డ్రెయిన్స్ పరిశీలించి పలు సూచనలు - రహదారులు సందర్శించిన కమిషనర్ - మ్యాన్‌హోల్స్ ఎత్తు పెంచడానికి ప్రతిపాదనలు
- సమస్యలు పరిశీలించి పరిష్కరించండి- స్మార్ట్ వాటర్ డ్రెయిన్ పనులను వేగవంతం చేయండి - రహదారి పనులు వేగవంతం చేయండి
- రెవెన్యూపార్క్‌లో పబ్లిక్ జిమ్, బిల్డర్స్ ఎక్విప్‌మెంట్

విశాఖపట్నం : దయాల్ నగర్ కాలనీని మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా దయాల్‌నగర్, విశాలాక్ష్మినగర్, రెవెన్యూ కాలనీని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దయాల్‌నగర్‌లోకి ఖాళీ స్థలంను పార్కుగా రూపొందించిన దానిని పరిశీలించారు. అనంతరం కాలనీలోని స్మార్ట్ వాటర్ డ్రెయిన్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇంటర్నల్ రహదారులను సందర్శించారు. మ్యాన్‌హోల్స్ వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలపగా ఎత్తు పెంచనున్నటుల తెలిపారు. స్మార్ట్ వాటర్ డ్రెయిన్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తయిన రహదారులను విశాలాక్షినగర్‌లో పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ పార్కును పరిశీలించారు. పబ్లిక్ జిమ్, పిల్లల పార్కు ఆటవస్తువులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అనంతరం విశాలాక్ష్మినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్యలు వివరించగా త్వరలో పరిష్కరించనున్నట్లు వివరించారు. అవసరమైన చోట ప్రహరీగోడ నిర్మించాలని కోరారు.

పర్యటనలో వుడా విసి బసంత్‌కుమార్, దయాల్ నగర్ రెసిడెన్షియల్ సంక్షేమ సంస్థ ప్రతినిధులు, రెవెన్యూ, విశాలాక్షినగర్ రెసిడెన్షియల్ సంక్షేమ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

జోన్-1 కమిషనర్ సన్యాసినాయ్డు, ఎస్ఇ వేణుగోపాల్, ఎఎంఓహెచ్ డా॥ లక్ష్మితులసి, ఏసిపి వెంకటేశ్వరరావు, ఇఇ చక్రవర్తి, డిఇ శ్రీధర్, ఎఇ నాయుడు, ఎస్.వి.మంగరాజు తదితరులు పర్యటనలో పాల్గొన్నారు.

**VISAKHAPATNAM URBAN DEVELOPMENT AUTHORITY**

'e' Procurement Short Tender Notice
VUDA invites the following Tenders on 'e'-Procurement Platform

| Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
| --- | --- | --- |
| 7/2018/19/CE/EE-IV/ VUDA, DT.25-05-2018 (Recall) | 8,34,887/- | 01-06-2018 by 3.00pm |

For details log on to www.apeprocurement.gov.in

Sd/- CHIEF ENGINEER VUDA

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఎలక్ట్రికల్ పనులు**

ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-119E తేదీ. 17.05.2018

పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో (1) రిసెప్షన్ యార్డు (RYD) /విశాఖపట్నం - క్యారీయింగ్ అవుట్ NPOH & "C" క్యాటగిరి వ్యాగను రిపేర్లు. (2) ఎలక్ట్రిక్ లోకోషెడ్/ విశాఖపట్నం వద్ద హోమింగ్ 200 లోకోలు కొరకు పెంపుదల మరియు (3) వాల్తేరు MYD రోడ్ ఓవర్ బ్రిడ్జి లెవెల్ క్రాసింగ్ SP-5 స్థానంలో మోడిఫికేషన్‌కు సంబంధించి 25KV OHE డిజైన్, సప్లయి, ఎరక్షన్, టెస్టింగ్ & కమీషనింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 81.41 లక్షలు, బయానా: ₹ 1,62,820/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,000/-, పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 29.06.2018న 1200 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (Con), భువనేశ్వర్

PR-20/CB/18-19

# విజయభాను సంపాదకీయం

## వ్యక్తిలోపమే సామాజిక దారుణం

అణగారిన వర్గాల వారూ, మహిళలూ, పిల్లలూ బలవుతుండటం సమాజ వికృతత్వాన్ని ప్రతిబింబిస్తున్నది. సామాజిక హింసకు, నేరాలకు మూలం వ్యక్తిలోపంగా మాత్రమే పరిగణించటం సరికాదు. ప్రతి నేరానికీ దానిదైన ప్రత్యేక సామాజిక, సాంస్కృతిక మూలం ఉంటుంది. కుల, మత వివక్ష, అణిచివేతలకు, హింసా దౌర్జన్య కాండలకు సమాజంలోని అసమానతల్లో మూలాలు ఉన్నట్లే, మహిళలు, పిల్లలపై జరుగుతున్న విషసంస్కృతి కారణంగా చూడాలి. నేడు పిల్లలను కిడ్నాప్ చేస్తున్న అనేక సంఘటనలు సమాజాన్ని కుదిపివేస్తున్నాయి.అఘాయిత్యాలు అమానుషత్వానికి పరాకాష్టగా కనిపిస్తున్నప్పుడు సహజంగానే సమాజంలో ప్రతిస్పందన తీవ్రంగానే వ్యక్తమవుతున్నది. స్థానికంగా ప్రజలు యావత్తూ ఆందోళన వ్యక్తం చేయటమే కాదు, అనుమానాస్పదంగా చీకటిలో కనపడితే చాలు. చితకబాదేస్తున్నారు. కతువాలో ఎనిమిదేండ్ల చిన్నారిని అపహరించి ఆరు రోజులు లైంగికదాడి చేసి హత్యచేసిన తీరు భయానకమైనది. ఈ ఘటనపై ప్రజలంతా తీవ్ర నిరసన తెలుపుతూ, దోషులను శిక్షించాలని అంటుంటే, నిందితులకు మద్దతుగా కొందరు మంత్రులు ప్రకటనలివ్వటం, ఆ పార్టీ కార్యకర్తలు జెండాలతో ఊరేగి సంఘీభావం ప్రకటించటంపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసు హెచ్చరికలు, ఎమ్మెల్యేల హెచ్చరికలతోనైనా ఇది చల్లారుతుందేమో చూద్దాము. ప్రజాందోళనలూ, సమాజ ప్రతిస్పందనల నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా స్పందించక తప్పని పరిస్థితి నెలకొన్నది. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా తనదైన శైలిలో జోక్యం చేసుకోక తప్పేటట్లు లేదు. లైంగికదాడి బాధితులు పదహారేండ్ల కన్నా పిన్న వయస్కులైనప్పుడు నిందితులకు ఉరిశిక్ష విధించేలా బిల్లు రూపొందించారు. చిన్నపిల్లలపై లైంగిక నేరాలు అరికట్టడానికి రూపొందించిన చట్టానికి మరింత పదునుపెట్టాలని ప్రభుత్వం చూస్తున్నది. ఆరేండ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో దుండగులు ఒక యువతిపై లైంగికదాడి చేసి, క్రూరంగా హింసించి ఉసురు తీసినప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు సాగాయి. ప్రజాగ్రహాన్ని గ్రహించిన నాటి యూపీఏ ప్రభుత్వం లైంగిక నేరాలపై తీవ్ర చర్యలకు వీలు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ప్రజా ప్రతిస్పందనలు, మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నదానికి ప్రతీకగా అంతే వేగంగా నిర్భయ చట్టం కూడా వచ్చింది. కానీ దేశవ్యాప్తంగా లైంగికదాడులు తగ్గకపోగా పెరిగాయని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తుండటం గమనార్హం. నేరాలు పెరిగిపోవటానికి నేరస్తుల నిర్భీతి తనమే కారణం. సత్వర విచారణలు, తీర్పులు వచ్చి శిక్షింపబడుతామన్న భయం కరువైంది. మరోవైపు నేరస్తులకు వారి సామాజిక సమూహా ల మద్దతు, రాజకీయాల అండ తోడవుతున్నది. ఈ క్రమంలోనే నేరాలుచేసి దాన్ని చూపి సమాజాన్ని భయపెట్టి బతుకుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. నేరస్తులదే సమాజంపై ఆధిపత్యంగా ఉంటున్న దుస్థితి ఏర్పడింది. నేరాలపై సత్వర దర్యాప్తు, నిందితుల అరెస్టు, పటిష్టమైన సాక్ష్యాధారాలు, న్యాయస్థానాల్లో సత్వర న్యాయవిచారణ, తీర్పులు నేరగాళ్లను భయపెడుతాయి. అంతేకానీ చట్టాలకు పదునుపెట్టి నేరాలను అరికట్టాలనుకోవటంలో సమస్య ఉన్నది. ఏం చేస్తే నేరాలు సమసిపోతాయన్న దాంట్లో ప్రభుత్వాలకు స్పష్టత, అవగాహన కొరవడింది. పౌర సమాజం, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఈ విషయంపై ప్రభుత్వాలకు ఎంత చెప్పినా ఫలితం ఉండటంలేదు. చట్టాలు, కఠిన శిక్షలు నేరాలను అరికట్టలేవని చెబుతూనే ఉన్నారు. కానీ పాలకులు ఆ వైపుగా దృష్టిసారించిన దాఖలాలు కనిపించటంలేదు. నిర్భయ చట్టం వచ్చినప్పుడు, వరంగల్‌లో యాసిడ్ దాడి చేసిన ముగ్గురు అనుమానితులు ఎన్‌కౌంటర్లో హతులైనప్పుడు నేరాలు తగ్గుముఖం పడుతాయని అమాయకంగా నమ్మినవారు న్నారు. కానీ వాస్తవం దానికి విరుద్ధంగా ఉన్నది. 2015తో పోలిస్తే, 2016లో ఈ తరహా నేరాలు 82 శాతం ఎక్కువయ్యాయని జాతీయ క్రైం రికార్డుల బ్యూరో తెలిపింది. ఇంకా భయంకరమైన వాస్తవం ఏమంటే గత పదేండ్లలో పసిపిల్లలపై లైంగికదాడులు వందల రెట్లు పెరిగాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వాస్తవాల నేపథ్యంలోనైనా నేరాల మూలాల్లోకి వెళ్లి పరిష్కారాలు వెతుకకపోతే పరిస్థితి మరింత దిగజారక తప్పదన్న చేదు నిజం భీతి గొల్పుతున్నది. నిస్సహాయులైన వారిపై అమానుషదాడులు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. అణగారినవర్గాల వారూ, మహిళలూ, పిల్లలూ బలవుతుండటం సమాజ వికృతత్వాన్ని ప్రతిబింబిస్తున్నది. సామాజిక హింసకు, నేరాలకు మూలం వ్యక్తిలోపంగా మాత్రమే పరిగణించటం సరికాదు.



షీలానగర్‌లో ఐకాన్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోర్సు కన్వీనర్ డా.పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ పెల్వియ సిటబులర్ ట్రామా మేనేజ్‌మెంట్‌నకు ప్రత్యేక నైపుణ్యతావర్గం ఆవశ్యకతను తెలిపారు. ఈ కోర్సు శిక్షణ కొరకు లక్షలాది రూపాయలు వెచ్చించి విదేశాలకు వెళ్ళి నేర్చుకునేవారని, మరియు ఎంతోకాలంగా సర్జన్లు ఎదురుచూస్తున్న కలలాంటి ఈ శిక్షణ ఇప్పుడు మన దేశంలోనే సమీపంలో సాకారమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఉదయ్‌కుమార్, డా.వి.ధర్మారావు, డా.పి.అశోక్‌కుమార్, ప్రొఫెసర్ సుఖేష్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



సీనియర్ బార్ కౌన్సిల్ సభ్యుడు ఎస్. కృష్ణమోహన్ రానున్న ఏ.పీ బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీచేసేందుకు నామినేషన్‌ను దాఖలు చేశారు ఏ.పీ. బార్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్. రేణుకను కలిసి తవ నామినేషన్ అందించారు. అడ్వకేట్లకు సంబంధించి అన్ని సమస్యలను కొలిక్కి తెస్తానని అన్నారు. జూనియర్ అడ్వకేట్ల సంక్షేమానికి సంబంధించి మరియు రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ల సంక్షేమానికి అందాల్సిన కార్పస్ నిధి కొరకు పూర్తి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మహానాడు పోస్టర్ ఆవిష్కరణ



గ్రేటర్ విశాఖ 27వ వార్డు అధ్యక్షుడు బాపూ ఆనంద్ ఆధ్వర్యంలో మహానాడు బ్రోచర్‌ను విడుదలచేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. ఈ కార్యక్రమంలో గోడి నరసింహాచారి, కర్రి ధనలక్ష్మి. భవాని, గణేష్, బంగారి రవి, శంకర్, వినయ్, సారిపల్లి సంతోష్, బెహరా వెంకటరత్నం తదితరులున్నారు.

## టూరిజం రిసార్ట్‌లో చిరుత కలకలం

మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్ శివాని జిల్లాలోని పర్యాటక రిసార్ట్‌లో చిరుత కలకలం సృష్టించింది. పెంచ్ నేషనల్ పార్కు సమీపంలో ఉన్న రిసార్ట్‌లోకి ప్రవేశించిన చిరుత సామాను భద్రపరిచే గదిలోకి చేరింది. అక్కడున్న సిబ్బంది చిరుతను చూసి వెంటనే ఆ గదికి గడియ పెట్టి పులి సంరక్షణ అధికారులకు సమాచారం అందించారు. అటవీ అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని చిరుతను బంధించి అడవిలో వదిలిపెట్టారు. వన్యప్రాణులు దాహం తీర్చుకోవడానికి రిసార్ట్ సమీపంలోకి వస్తుంటాయనీ.. అలానే చిరుత కూడా ప్రవేశించిందని అధికారులు తెలిపారు. చిరుత కారణంగా పర్యాటకులకు ఎలాంటి హానీ కలగకపోవడంతో అంతా వూపిరి పీల్చుకున్నారు.

# కవి సమయం

## తల్లి దండ్రులు

కనిపించని దైవానికి ప్రతిరూపం కనిపించే తల్లి దండ్రులు
ఈ ధరణిపై నడయాడే ప్రత్యక్ష దైవాలు
సర్వస్వం త్యాగం చేసి తమకున్నదంతా ధారపోసి
రక్త మాంసాలను స్వేదంగా మార్చి
పిల్లల అభ్యునతికీ కృషి సల్పి
జీవన పర్యంతరం త్యాగం చేసి
ప్రతిఫలమేమీ ఆశించని భగవస్వరూపులు
కలికాలం జాడ్యం వలన తల్లిదండ్రుల
కష్టాలను, త్యాగాలను గుర్తుంచుకొని
కృతజ్ఞతాభావం వుంచుకోవడం అటుంచి
కూరలో కరివేపాకు వలే
అవసరం తీరాక, రెక్కలొచ్చి ఎగిరిపోయాక
తోడూ నీడగా వుండడం మానేసి
వారి ఖర్మాన వారిని వదిలేయడం
ఎంతటి దౌర్భాగ్యం, అమానుషం
స్వార్ధానికి, లోభానికి పరాకాష్ట
ధర్మ విరుద్ధం, అధర్మ వర్తనం
అధ: పాతాళానికి జీవితం కుంగిపోవడం
రౌద్రవాది నరక కూపాల ప్రాప్తం

కవిత రచన :
సి.ప్రతాప్
సెల్‌నెం: 90636 22665

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ ; తిథి: ద్వాదశి సా.6.22; చిత్త రా.9.31; ఉ.వ.5.31ల 7.07; తె.వ.3.13ల 4.51.

శనివారం 26-05-2018

**మేషం** : చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధు మిత్రలాభం, సంతానంలో సఖ్యత, నూతన పరిచయాలు పెరుగును. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహిం చండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. **వృషభం** : పనులు సక్రమంగా పూర్తికావు. పెండింగు వ్యవహారాలు పూర్తి అగును. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. **మిథునం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. **కర్కాటకం** : ఉద్యోగులకు ఉన్నత స్థితి పొందుతారు. లాభం కలుగును. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఆదాయం సమృ ద్ధిగా వుండును. యశోభూషణ ప్రాప్తి, అధికార లాభం కలుగును. మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. **కన్య** : దూర ప్రయాణములు చేస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలతో సంభాషించునపుడు సంయ మనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు **తుల** : ఏ రంగమందు ఉన్నవారికైనా బాగుంటుంది. ఖర్చులు అధికం. కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. **వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. **ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. **కుంభం** : ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్య లెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు. **మీనం** : ఆర్థిక లావాదేవీలు బాగుండును. విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

# హనుమంతుని వేదాంత కథ

# సంకీర్తన



ఒక రోజు శ్రీ రాముడు హనుమంతుని దగ్గరికి పిలిచి హనుమా !నేను చెప్పిన వేదాంత విషయాలన్నీ విన్నావు కదా. దేహ, జీవ, పరమాత్మలకు సమన్వయము చేస్తూ చెప్పు అని కోరాడు .అదే శిరోధార్యంగా భావించిన పరమ భక్త శిఖామణి మారుతి శ్రీ రామా ! వేదాంత రహస్యము తెలిసిన తరువాత కూడా ఈ దేహం ఉన్నంత వరకు దేహాన్ని, జీవుణ్ణి ,పరమాత్మను వేరు వేరుగానే భావించాలి .దేహ దృష్టితో పరమేశ్వరుని ధ్యానిస్తూ ,సేవించాలి. అన్ని భావాలను త్యజించి, శరణాగతి పొందాలి. ఇతరు లకు ఉపకారం చేస్తూ, వారు కూడా భగవంతుని స్వరూపంగా భావించి, సేవించాలి. ఇలాంటి దానినే భక్తి లక్షణం అంటారు. ఇదే విశిష్టాద్వైత సిద్ధాంతం. జీవుడు వేరు, పరమాత్మ వేరు అని భావిస్తూ, భగవంతుని స్మరిస్తూ ...భగవంతుని పూజలు చేస్తూ ...భగవంతుని మూర్తులను చూసి ఆనందిస్తూ ఉండటాన్నే ద్వైతం అంటారు. జీవుడు, పరమాత్మ ఒక్కరే .ఎందులోను భేదం అనేది లేదు అని భావనలో, ఆచరణలో చూపించటం జ్ఞాన లేక, విజ్ఞాన లక్షణం అంటారు. ఇదే అద్వైత భావన. దేహ బుధ్యాతు దాసోహం, జీవ బుద్ధ్యాతు త్వదంశః ఆత్మా బుధ్యాతు త్వమేవాహం ఇతి మే నిశ్చితా మతిహ్ రామా ! దేహ దృష్టిలో నేను నీకు దాసుడిని .జీవ దృష్టిలో నీవు పరమాత్మవు. నీ అంశ చేత నేను జీవ స్వరూపుడను.పరమాత్మ దృష్టిలో నీవే నేను-నేనే నీవు. ఈ మూడు లక్షణాలు నాలోనూ, నీలోను ఉన్నాయి. ఇంక భేదానికి అవకాశమే లేదు. అని స్పష్ట పరచాడు హనుమంతుడు.. అంజనా నందనుడి సమాధానం విని పరమానంద భరితు డయ్యాడు దాశరధి. త్వమేవాహం, త్వమేవాహం అని చాలా సార్లు హనుమను అభినందించాడు. యత్రాస్తి భోగో నహి తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నహి తత్ర భోగః శ్రీ మారుతిత్సేవన తత్పరాణాం భోగశ్చ, మోక్షశ్చ, కరస్త యేవ అంటే ఎక్కడ భోగం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడ మోక్షం ఉంటుందో అక్కడ భోగానికి అవకాశమే లేదు. కానీ శ్రీ హనుమ సేవా తత్పరులైన వారికి భోగమూ ,మోక్షమూ రెండు తప్పక లభిస్తాయి అని శ్రీ రాముడు వరం అనుగ్రహించాడు. దానికి వెంటనే ఆంజ నేయుడు నువ్వు శివుడవు. నేను భద్రుడను.నీకూ నాకు భేదమే లేదు అని చెప్పాడు.

**చిటికెల భాగవతం**

అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత లక్ష్మణుడు, భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు. వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు. రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి,ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అయిన ఒక పని అప్పగించారు. అదే చిటికెల కార్యక్రమం .ఆ పనినైనా తనకు ఉంచినందుకు పరమానంద పడ్డాడు మారుతి. అందరికి అంగీకారమైన పరిష్కారం లభించింది. అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత, లక్ష్మణుడు,భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు . వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు .రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి, ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అరున ఒక పని అప్పగించారు. అదే చిటికల కార్యక్రమం. పగలంతా గడిచి పోయింది. సీతాదేవి శ్రీ రాముని గదిలోకి ప్రవేశించింది. హనుమ బయటకు వచ్చేశాడు. తలుపులు మూసేశారు దంపతులు.

రాముడు ఎప్పుడు ఆవలిస్తాడో తెలీదు అందుకని హనుమ విడువకుండా చిటికెలు వేస్తూనే ఉన్నాడు. రాముడికి ఆవులింతలు వచ్చి, ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. పథకం బెడిసికొట్టింది. మళ్ళీ అంతా సమావేశమై సేవలన్నీ ఆంజనేయుడే చేయాలి అని నిర్ణయించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# తపాలా ఉద్యోగుల వంటావార్పు




నర్సీపట్నంః దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రామీణ డాక్‌సేవక్స్(జిడిఎస్)కి కమలేష్‌చంద్ర కమిటీ నందు సానుకూల సిఫార్సులను అమలు చేయాలని నర్సీపట్నం తపాలా ఉద్యోగులు చేస్తున్న నిరసనలో భాగంగా శుక్రవారం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎఫ్‌పిఇ, ఎఫ్ఎన్‌పిఒ, ఏఐజిడిఎస్‌యు నాయకులు బండారు నూకరాజు, పి.సూర్య నారాయణ, ఎస్.స్వామినాయుడులు మాట్లాడుతూ జిడిఎస్, ఉద్యోగుల సమ్మె, జిడిఎస్ ఉద్యోగుల వేతన సవరణ కొరకు నియమించిన శ్రీకమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులోని సానుకూల సిఫారసులను వెంటనే అమలుపర్చాలన్నారు. రెగ్యులరీ ఉద్యోగులకు 7వ వేతన సంఘం సిఫార్సులు ఉద్యోగులకు అను కూలంగా లేకపోయినప్పటికీ ప్రభుత్వం ఏకపక్షంగా తేదీ.01.01.2018 నుంచి అమలు చేసిందన్నారు. జిడిఎస్ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కమిటీ ఒక సంవత్సరంలోపే తన రిపోర్టు సమర్పిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెరుచుకోని రైల్వే గేటు

యలమంచిలి రూరల్ః మండలంలోని ఏటికొప్పాక మార్గంలో ఉన్న రైల్వేగేటు తెరుచుకోలేదు. మరమ్మత్తుల నిమిత్తం ఈ నెల 15 నుంచి 23వతేదీ వరకు రైల్వే గేటును మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే గేటు గురువారం తెరుచుకుంటుందని గ్రామస్థులు ఆశించారు. అయినప్పటికీ అది తెరుచుకోలేదు. ఇంకా రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో గేటు తెరుచుకోలేదు. ఎప్పుడు తెరుస్తారో అని కూడా గేట్‌మెన్ సమాచారం లేదని తెలిసింది. ఇప్పటికే తాము చాలా ఇబ్బందులు పడ్డామని, మరమ్మత్తులు పూర్తి చేసి తక్షణం గేటు తెరిపించేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను వాహనదారులు, ఏటికొప్పాక ప్రజలు కోరుతున్నారు.

# ఆదరణ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

రోలుగుంటః ఆదరణ పథకంలో కులవృత్తిదారులు రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ శచీదేవి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు చెందిన కులవృత్తిదారులు 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్షికాదాయం లోబడి ఉండాలన్నారు. అలాంటి వారు మాత్రమే మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదిం చాలని ఆయన కోరారు.

# ధాన్యలక్ష్మికి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్ట లక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధాన్య లక్ష్మికి స్నపనము, పంచా మృతాభిషేకము, అర్చన, ప్రత్యేక పూజలు జరిగాయి.శుక్రవారం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ధాన్యలక్ష్మికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, సతీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 5వ తేదీ నుంచి

# సంగీత కళాశాల పరీక్షలు

విజయనగరం: 2018-19 వాద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించేందుకు తేదీలు ప్రకటించిందని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనురాధా పరశురాం తెలిపారు. 2018-19 వార్షిక సిద్ధాంతం పరీక్షలు జూన్ 5, 6, 7 తేదీల్లో జరుగుతాయని విద్యార్థులు ఆయా తేదీలను గమనించాలని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబరుగా నర్సీపట్నం నుండి నామినేషన్

నర్సీపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం హైకోర్ట్ బార్ కౌన్సిల్ కు జరగబోతున్న ఎన్నికలకు మెంబరుగా గిరిజన తెగల అభ్యర్థిగా నర్సీపట్నం బార్ నుండి న్యాయవాది రొబ్బా నానిబాబుదొర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ బార్ కౌన్సిల్ సెక్రటరీ రేణుకకు హైదరాబాదులో నామినేషన్ దాఖలు చేసారు. సుదీర్ఘకాలం తరువాత విశాఖపట్నం జిల్లా నుండి గిరిజన తెగలకు చెందిన న్యాయ వాది ఈ ఎన్నికలలో పోటీ చేయడం సంతోషకరమైన విషయం. గిరిజనులకు న్యాయ సహాయం అందించడంలో, వారి సమస్యలను పరిష్కారం చేయడానికి తన వంతు క అషి చేస్తానని ఈ సందర్భంగా రొబ్బా నానిబాబుదొర తెలియజేశారు.

# మండలానికో కస్టమ్ హైరింగ్ సెంటర్

## వ్యవసాయాధికారి విజయలక్ష్మి

కొయ్యూరుః రైతులకు వ్యవసాయ పరికరాలను అద్దె ప్రాతిపదిక ఇచ్చేందుకు మండలానికో కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు ఏఒ విజయలక్ష్మి తెలిపారు. మండలానికి ఒకటి చొప్పున వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు గాను ఈ సెంటర్లలో రైతులకు అతి తక్కువ అద్దెకు ఇచ్చేలా పవర్‌టిల్లర్, వరినాట్లు యంత్రం, కోత యంత్రం, నూర్పిడి యంత్రం, గలుబు తీసే యంత్రం, స్ప్రేయర్లు తదితర వ్యవసాయ పరికరాలు ఉంచేందుకు వీలుగా రూ.216.77లక్షలు మంజూరైనట్టు తెలిపారు. అలాగే రైతు స్వచ్ఛంధంగా వ్యవసాయ యాంత్రీకరణ అవసరమైన సామగ్రిని వ్యవసాయ యాంత్రీకరణకు అవసరమైన సామగ్రిని వ్యవసాయశాఖ ఇచ్చే రాయితీని వర్తింపజేస్తూ కొనుగోలు చేసుకోవాలంటే ఇందుకు వీలుగా డిబిటి విధానం అమల్లోకి వచ్చిందన్నారు. దీనిని వినియోగించుకునేందుకు రైతు అగ్రిమిషనరీ డాట్ఎన్ఐసి డాట్‌ఇన్‌లో లాగిన్ అయి వివరాలతో రిజిస్టర్ చేసుకుంటే ఓటిపి వస్తుందని అది ఎంటర్ చేస్తే లాగిన్ ఐడి వస్తుందన్నారు. ఈ లాగిన్ ఐడితో రైతులకు ఏ పరికరం కావాలో ఎంటర్ చేసి ఆయా కంపెనీతో మాట్లాడుకొని వారికి కావల్సిన పరికరంనేరుగా తక్కువ ధరకు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. గిరిజనులకు గ్రీన్‌మెన్యూర్ ఏర్పాటుకు వీలుగా మండలానికి 100 హెక్టార్లలో వేసుకునేందుకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఇందుకయ్యే ఖర్చులో ఐటిడిఎ 25శాతం, వ్యవసాయశాఖ 75శాతం రాయితీతో రైతుకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అలాగే 60శాతం రాయితీపై పవర్‌టిల్లర్లు, పెద్ద ట్రాక్టర్లు ట్రాలీలు, 50శాతం రాయితీపై దమ్ము చక్రాలు, దుక్కిసెట్, గాలిపోత ప్యాన్, ఆయిల్ ఇంజన్లు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. ఈ అవకాశాన్ని ఆదివాసీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు



నర్సీపట్నంః అన్ని విధాలుగా మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ అనిత అన్నారు. శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అన్ని వార్డుల్లో అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం జర్మనీ నుంచి లేటెస్ట్ టెక్నాలజీ మిషనరీతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం వాహనాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా ఎంతో సులువుగా తొందరగా పట్టణాన్ని శుభ్రం చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం టౌన్ ప్లానింగ్‌లో అవకతవకలు ఉన్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్లాన్ అప్రూవల్‌కు దరఖాస్తు చేసుకుంటే అధికారులు రోజుల తరబడి తిప్పుతున్నారని కౌన్సిలర్ చెరుకూరి సత్యనారాయణ అధికారులను ప్రశ్నించారు. అనంతరం పలు అంశాలపై తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సరోగసి బాధితురాలు నాగలక్ష్మికి న్యాయం జరగాలి

## జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు



విశాఖపట్నం: పిల్లలు కావాలంటే దత్తత తీసుకోవాలని అంతేకాని పిండాల మార్పిడి చరిత్రలో ఎక్కడా లేదని జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు వివరించారు. శుక్రవారం కెజిహెచ్ గైనిక్ వార్డులో చికిత్స పొందుతున్న సరోగసి బాధితురాలు నాగలక్ష్మిని వారు పరామర్శించారు.

ఈ సందర్భంగా వారు పాత్రి కేయులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనపై వైద్యశాఖ సత్వరమే విచారణ కమిషన్ నియమిం చాలన్నారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని, పోలీసులు స్వతంత్రముగా వ్యవహరించి, డాక్టర్లను పిలిచి ఎంక్వయిరీ గావించాలన్నారు. దేశంలో ఆసుపత్రులు, విద్యాసంస్థలు విపరీతంగా వస్తున్నాయన్నారు.

అమ్మాయికి తెలుపకుండా మభ్యపెట్టి 25వేలు యిచ్చారని, ఆపరేషన్ చేయడానికి వాళ్ల తల్లిదండ్రులను పిలవాలని వాళ్ల సంతకము తీసుకోవాలన్నారు. సంతానం కావాలను కునే వ్యక్తులు డబ్బు ఆశ చూపి ఇలా చేశారన్నారు. కాబట్టి వైద్యశాఖ కమిషనరు చట్టప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆమెకు 8 లక్షల పరిహారం యివ్వాలని, ఉద్యోగం, ఇల్లు యివ్వాలని, ముగ్గురి పిల్లలకు సాంఘీక సంక్షేమశాఖ ద్వారా ఉచిత విద్యాభ్యాసంను చెప్పించాలన్నారు. ఆమెకు న్యాయం జరగపోతే అధిఆకారులపై చర్యలుంటాయన్నారు. ఇటు వంటి సంఘటన జరిగిందని తెలుసుకుని వెంటనే వచ్చి అధికారులతో మాట్లాడానన్నారు.

ఇటువంటి బాధితులు ఇంకా వున్నారని నాగలక్ష్మి తెలిపిందన్నారు. అంతకు ముందు వారు బాధి తురాలితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో కెజిహెచ్ సూపరిం టెండెంట్ డా.అర్జున్, ఆంధ్రా మెడికల్ కాలేజి సూపరిం టెండెంటు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పంచగ్రామల భూసమస్యపై

# మంత్రి గంటా సమావేశం



సింహాచలం : పంచగ్రామల భూసమస్యపై సర్క్యూట్ హౌస్‌లో మంత్రివర్యుల గంటా శ్రీనివసరావు నిన్న పంచగ్రామల రైతులు రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి రైతుల సమస్యలు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. 1996 సంవత్సరంలో ఇనాం తహశీల్ధారు పంచ గ్రామాలలో ఉన్న రైతుల తాలూకా జిరాయితి భూములను సింహాచల దేవస్థానంకు పట్టా ఇచ్చారు.

ఈ విషయమై రైతులు హై కోర్టును ఆశ్రయించగా కోర్టు పునర్విచారణ చేయమని అప్లియెంట్ అథారిటీ అయినా ఆర్‌డిఓకి ఇటీవల హైకోర్టు ఆర్డర్ ఇవ్వటం జరగగా ఈ విషయమై జిల్లా రెవిన్యూ అధికారి గోవిందరావుకు రైతులు యొక్క రికార్డులు వంశపారంపర్యంగా ఎన్నో ఏళ్ళనుంచి రైతులకు ఉన్నాయని రికార్డులు పరిశీలించి రైతులకు త్వరగా తగు న్యాయం చేయమని మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశానికి భీమిలి ఇన్‌ఛార్జి విజయ బాబు టిడిపి నాయకుడు కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ కర్రి స్వామి, 72వ వార్డు ప్రెసిడెంట్ పి.వి.నర సింహం, టీడీపీ నాయకులు గుసిడి.శంకరరావు లండ శ్రీను పాలవలస రాంబాబు నరవల అప్పారావు వై వరంబాబు రాజనాల సత్యారావు మజ్జి సూరిబాబు లంక సత్తిబాబు, పంచదార్ల శ్రీనివసరావు, మేక కాసుగోపాల్, ముగ్గు కిరణ్, మజ్జి కోటి ఇతర నాయకులు మరియు విజినిగిరిపాలెం పాత అడివివరం వేపగుంట రైతులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర




నాతవరంః సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని గుమ్మిడుగొండ పంచాయతీలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్థులు గ్రామంలో మరొక వాటర్ ట్యాంకు నిర్మించాలని కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజల సమస్య లను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం దోహద పడుతుందన్నారు.

గ్రామస్థులు సమస్యలను త్వరలో పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్ల వెంకటరమణ, ఎంపిటిసి మాకిరెడ్డి నాగయ్యమ్మ, ఉప సర్పంచ్ మడక పోతురాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదరణ పథకానికి దరఖాస్తులకు ఆహ్వానం

రావికమతంః ఆదరణ పథకంలో భాగంగా ఆధునిక పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేతి వృత్తులదారుల్లో ఉత్పాదక శక్తి పెంపొందించేందుకు ఆధునిక పనిముట్లు రాయితీపై పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికోసం రూ.30 వేలు, రూ.20 వేలు విలువ చేసే పనిముట్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఆసక్తి గల చేతివృత్తిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 70 శాతం సబ్సిడి, 20 శాతం రుణం, 10 శాతం లబ్ధిదారులు భరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాసాధికారిత సర్వేలో నమోదైన వెనుకబడిన కులాల వారు ఈ పథకానికి అర్హులన్నారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### మతిస్థిమితం లేనివారిపట్ల

# మానవత్వం చూపండి

- దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- పిల్లల కిడ్నాప్‌లు వదంతులు మాత్రమే

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరిక



విశాఖపట్నంః మతిస్తిమితం లేనివారిపట్ల మానవత్వం చూపించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. పిల్లల కిడ్నాప్ ఘటనలు వట్టి వదంతులు మాత్రమేనన్నారు. సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. సమాజం, ప్రజలకు మంచికి ఉపయోగపడాలని అన్నారు. వదంతులు వ్యాప్తి చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయరాదని హెచ్చరించారు. ఇది దుర్మార్గమని అన్నారు. మతిస్థిమితం లేనివారు, బిచ్చగాళ్లపై దాడులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 23వ వార్డు జామియా మసీదు ఎదురుగా ముస్లిం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఎక్కువ మంది పిల్లల కిడ్నాప్‌లు, దాడులు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. అవన్నీ నదంతులు మాత్రమేనని, రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపింపజేయడానికి ఇట్టి పనులు చేస్తున్నారని వాసుపల్లి ఆరోపించారు.

# అసత్య ప్రచారం చేస్తే ఐటి చట్టంతో కేసులు

## జిల్లా ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలుచేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేసున్న వారిపై ఐటి చట్టం క్రింద కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన మాసాంతర నేర సమీక్షా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసత్య ప్రచారాలు నిరోధించేందుకు గ్రామ స్థాయిలో విస్రుత ప్రచారం చేయాలని, రాత్రి గస్తీగాని, పెట్రోలింగ్‌ను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పుకార్లతో అమాయకులు, మతి స్థిమితం లేనివారిపై , బిచ్చగాళ్ళపై జరుపుతున్న దాడులను అరికట్టాలన్నారు.

గ్యాంగులు, కిడ్నాపులకు పాల్పడే ముఠాలు మన ప్రాంతంలో సంచరించటం లేదని ప్రజలకు తెలియజేసే విధంగా, అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఖైనీ, గుట్కాలు, గొలుసు దుకాణాలతో మద్యం విక్రయించే వారిపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై న్యూసెన్సు సృష్టించే వారిపై, మోటారు వాహన చట్టం ఉల్లఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

మహిళలపై దాడులను నిరోధించేందుకు చర్యలు చేట్టాలని ఆదేశించారు. మహిళలపై జరిగిన అఘాత్యాలపై నమోదు అయిన కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేయాలని, నింది తులకు శిక్షలు చేపట్టేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. నాన్‌బెయిలబుల్, వారెంట్లు దారులను వెంటనే అరెస్టు చేసి కోర్టులో మాజరుపరచాలన్నారు. దొంగతనాలు జగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అనుమానితులపైన, తరుచుగా నేరాలకు పాల్పడేవారిపైన హిస్టరీ షీట్స్ తెరవాలని, వారిపై మరింత నిఘా పెంచాలని సూచించారు.

అనంత రంగత మాసంలో దర్యాప్తులో ఉన్న కేసులను, తీవ్రమైన, మరియు చిన్న తరహా కేసులను సమీక్షించి, దర్యాప్తులో ఉన్న కేసులలో చేపట్టవలసిన చర్యలపై పోలీసు అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చి మార్గనిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ అట్టాడ వేంకట రమణ, పార్వతీపురం ఏఎస్పీ ఎం.దీపికా పాటిల్, బొబ్బిలి డిఎస్పీ సౌమ్మలత, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీలు త్రినాథ్, గురుమూర్తి, సి.సి.ఎస్.డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, డి.టి.సి.డిఎస్పీ హె.వి.ప్రసాద్, మహిళా పి.ఎస్.డిఎస్పీ కె.కుమార స్వామి, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సి.ఐలు వై.వి.శేషు, జి.రామకృష్ణ, విజయనగరం ఒన్‌టౌన్ సి.ఐ. వి.చంద్రశేఖర్, టూటౌన్ సి.ఐ బి.వి. జె.రాజు, ఎస్.కోట సి.ఐ వై.రవి., చీపురుపల్లి సి.ఐ శ్యామలరావు, విజయనగరం రూరల్ సి.ఐ.డి. లక్ష్మణరావు, సాలూరు సి.ఐ ఇషాక్ మహ్మద్, గజపతినగరం సి.ఐ కాళిదాసు, కొత్తవలస సి.ఐ రెడ్డి శ్రీనివాస్, న్యాయ సలహాదారుజానకీ రామారావు, పబ్లిక్ ప్రాసిక్యూలర్ పరశురాం, సహాయసబ్లిక్ ప్రాపిక్యూటర్లు, వివిధ పోలీసు స్టేషన్లుకు చెందిన ఎస్.ఐ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రాన్స్‌తిప్పకు రెండుపూటలా తాగునీటిని సరఫరాచేయాలి
## గ్రామపెద్దల డిమాండ్

యానాం : ఫ్రాన్స్ తిప్ప పరిసర గ్రామాలకు రెండుపూటలా తాగునీటి సరఫరాచేయాలని బాలయోగినగర్ గ్రామపెద్దలు డిమాండ్‌చేశారు. మండువేసవిలో ఒకపూట తాగునీటి సరఫరా చేయడంవలన ఆయా గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితి చూడలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

అన్ని గ్రామాలలో రెండుపూటలా తాగునీరు సరఫరా చేస్తుంటే ఫ్రాన్స్‌తిప్ప ప్రాంతం లోని బాలయోగినగర్‌కు, ఒల్డ్‌రాజీవ్‌నగర్‌కు, కోనావెంకటరత్నంనగర్‌కు, క్షత్రియ పరిషత్ కల్యాణ మండపం వెనుకగల కాలనీ, వీరభద్ర కాలనీలకు గత నెల రోజులుగా తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా పనుల శాఖ అధికారులు పైప్‌లైన్ మరమ్మతల పేరిట ఈ జాప్యం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదుచేసినా వారం రోజులలోగా నీటి సరఫరాచేస్తామని హామీఇచ్చారని కాని ఇంతవరకు అమలుజరగలేదన్నారు. శనివారం నాటికి రెండు పూటలా సరఫరాచేసేలా చర్యలు చేపడతామని ప్రజాపనులశాఖ ఎఇ మేడిసెట్టి శ్రీనివాసు గ్రామపెద్దలకు హామీ ఇచ్చారు, నీటి సరఫరాలో జాప్యంజరిగితే పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని గ్రామ పెద్దలు హెచ్చరించారు.

# గ్యాస్ కంపెనీలకు సీతంపేటలో అనుమతులు ఇవ్వద్దు

యానాం : స్థానిక మెట్టకూరు రోడ్డు మార్గంలోని సీతంపేట గ్రామంలో పలు గ్యాస్ గొడౌన్లకు అనుమతులు ఇవ్వద్దని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులకు వినతిపత్రంద్వారా విజ్ఞప్తిచేశారు. ఇప్పటికే సీతం పేటలో భారత గ్యాస్ గొడౌన్‌కు అనుమతుల ఉన్నాయని మరలా హెచ్‌పి గ్యాస్ గొడౌన్‌లకు అనుమతులు ఇస్తున్నారని వీటిని ఎట్టిపరిస్థితులలో అనుతులు ఇవ్వవద్దని కోరారు. గతంలో రీజియన్సీ సిరామిక్ పరిశ్రమను కార్మికులు అగ్నికి ఆహుతి చేసినప్పుడు ఈ గొడౌన్‌లో ఉన్న గ్యాస్ సిలెండర్లను ప్రజలు అప్పటికప్పుడు తరలించడంవలన పెనుప్రమాదం తప్పిందనా ఆ సిలేండర్లు పేలిఉంటే భారీ ప్రాణ నష్టం జరిగిఉండేదని వివరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రీజియన్సీ పబ్లిక్ స్కూల్, ఆ రోడ్డు ప్రాంతం ప్రజలతో రద్దీగా ఉంటుందని ఈ గ్యాస్ గొడౌన్లను పెట్టడానికి నిబంధనలు వర్తించవన్నారు. ప్రమాదకరమైన ఈ గ్యామస్ గొడైన్‌లను ఊరికీ దూరంగా తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనియెడలా పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామన్నారు. గ్రామపెద్దలు కె. మాధవ రావు, వి. సత్యనారాయణ, ఆర్. వీరభద్రం, ఎ. కాసులమ్మ, వందలాదిమంది సంతకాలుచేసి వినతిపత్రం సమర్పించారు.

# అగ్రిగోల్డ్ బాదితుల అత్మఘోష పాదయాత్రకు తరలిరండి



పరవాడ: పరవాడమండల అగ్రిగోల్డ్ భాదితుల మరియు ఏజెంట్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారము పరవాడ సింహాద్రి హోటల్‌లో సమావేశము జరిగింది.

ఈ నెల 30, 31 తేదీలలో అగ్రిగోల్డ్ భాదితుల ఆత్మఘోష పాదయాత్రలో రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మండలంలో అగ్రిగోల్డ్ భాదితులు మరియు ఏజెంట్లు పాల్గొనవలసిందిగా విశాఖజిల్లా కమిటీ మెంబర్ పైల సింహాద్రిరావు పిలుపునిచ్చారు. అనంతరము అయన మాట్లడుతూ బాధితుల ఆర్తనాదాలను మరియు డిపాజిట్ దారుల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిపాజిట్ దారుల ధన, మాన, ప్రాణాలను కాపాడాలని అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్థిక కల్లోలం నుండి బాధితులను కాపాడాలని, అడ్వాన్స్‌గా రూ. 3965 కోట్లు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన గుంటూరు నుండి బయలుదేరి 31 వ తేదిన వెలగపూడి వరకు జరుగు పాదయాత్రలో మండలంలో ఉన్న ఏజెంట్లు మరియు బాధితు లు అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్ల మరియు బాధితుల మండల కన్వీనర్ పైల సత్యనారా యణ, బండారు నాగేశ్వరరావు, బండారు అప్పారావు, పైల హరీష్, బి. వీరునాయుడు, చీపురుపల్లి నరసింగరావు, మాసవరపు అప్పా రావు, రొంగలి అప్పలరాజు, కె. గోపి, బండారు భాస్కరరావు మరియు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు

# సయ్యద్ ఇస్మయల్‌కు ఎన్టీఆర్ అవార్డు



యానాం : విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 95 జన్మదిన వేడుకలలో ఎక్సేరే సాహిత్య సాంస్కృతి సేవా సంస్థ విజయవాడ సయ్యద్ ఇస్మయల్‌కు ఎన్టీఆర్ అవార్డుతో సత్కరించనున్నారు. మే 28 వతేదీన విజయవాడలో జరగనున్న జన్మదిన వేడకల కార్యక్రమంలో యానాం గాంధీనగర్‌కు చెందిన ఇస్మయల్‌కు విజయవాడ బస్టాండ్ దగ్గరలో తుమ్మలపల్లి క్షేత్రయ కళాక్షేత్రంలో ఈ అవార్డును సినినాటుడు ఎం గిరిబాబు చేతుల మీదుగా అందచేయనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు చేతుల మీదుగా వివిధ ప్రాంతాలలో సేవలుచేసిన కళాకారులకు ప్రధానం చేయనున్నారు.

# సాయికి 'విశ్వకర్మ లెజండ్రీ' అవార్డు

పెద్దాపురం : గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ తాళాబత్తుల సాయికి ఈ నెల 27వ తేదీనాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న కార్యక్రమానికి ఆహ్వానం అందినట్లు సాయి తెలిపారు. ఈ అవార్డును తెలంగాణా శాసన సభ స్పీకర్ సిరికొండ మధు సూధనాచారి చేతుల మీదుగా స్వీకరించనున్నట్లు సాయి తెలిపారు. సూక్ష్మకళలో నేను చేసిన వినూత్న ప్రయోగాలకుగాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించినందుకుగాను విశ్వకర్మ లెజండ్రీ అవార్డును బహుకరించడం సంతోషకరమని సాయి తెలిపారు.

# నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ కమిటీ సభ్యునిగా నరవ పైడిరాజు



విశాఖపట్నం : విశాఖ జిల్లా నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ కమిటీ జాయింట్ కలెక్టర్ సృజన సారథ్యంలో ఏర్పాటుచేశారు. విశాఖ, నర్సీపట్నం, నకాపల్లి, పాడేరు రెవెన్యూ డివిజన్ల నుంచి సభ్యులను నియమించారు. నాయీ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు సూచనల మేరకు కమిటి ఏర్పాటు అయింది. విశాఖనుంచి నరవ పైడిరాజు, మహిళా సభ్యురాలు దేవగుప్తదేవి, అనకాపల్లి నుంచి కందికుప్ప గోవిందరావు, నర్సీపట్నం నుంచి సవరాపు నాగభూషణం, పాడేరు నుంచి పట్నాల రాంబాబుకు బిసి కార్పొరేషన్ డిఈ నాగేశ్వరరావు, ఈడీ గీతాదేవి చేతులమీదుగా వీరికి నియామక పత్రాలు అందచేశారు. నరవ పైడిరాజు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సోదరులు ఆర్థికంగా బలపడేందుకు అహర్నిశలు కృషిచేస్తానన్నారు

# ఈ నెల 28 నుండి జ్ఞానధార



అచ్యుతాపురం: ఈ నెల 28 నుండి జూన్ 9 వరకు ప్రభుత్వ పాఠఖాలలో చదువులో వెనుకబడిన విద్యార్ధులకు గురుకుల విధానంలో రెండు కేంద్రాలు ఏర్పాటుచేసి జ్ఞానధార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ దేవరాయల్ శుక్రవారం తెలిపారు. ప్రత్యేక తరగతులు కోసం 340 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసామన్నారు. 5 నుండి 6వ తరగతి, 9 నుండి 10వ తరగతులకు వెళ్ళె విద్యార్థులలో చదువులో వెనుకబడి ఉన్నవారికి ఈ జ్ఞానధార కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. బాలురకు ఎపిఆర్ఎస్‌లో, బాలికలకు కెజిబివి పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# దుర్గమ్మ గుడిలో సత్తిబాబు పూజలు

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గానికి మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలలో పోటీచేసేందుకు దుర్గమ్మ గుడిలో సామాజిక కార్యకర్త, దర్యాల తిప్ప రైస్ సంఘం మాజీ అధ్యక్షుడు మల్లాడి సత్తిబాబు పూజలు నిర్వహించారు. రానున్న మునిసిపల్ ఎన్నికలలో కౌన్సిలర్‌గా పోటీచేసేందుకు ఆయన సిద్ధంతి ఇచ్చిన సలహామేరకు ఈ పూజలు నిర్వహించి తీర ప్రాంతాలలోని పలువురిని కలుసుకొని తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు పుదుచ్చేరి రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికలు నెలరోజులలోగా జరపాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో యానాంలో ఎన్నికల సందడి మొదలైంది. అలాగే కోపరేటివ్ ఎన్నికలు జరగనున్నట్లు వస్తున్న ప్రచారం నేపథ్యంలో ఎన్నికల వేడి సంతరించుకొంది. ఏ క్షణాన్న ఎన్నికల తేదీ ఖరారు అవుతాయన్న ఆశాభావంతో పలువురు రాజకీయనాయకులు ఎన్నికలకు సిద్ధం అయ్యేందుకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. మున్సిపల్ ఎన్నికలలో సుమారు 14 వార్డులు, కౌన్సిలర్‌గా అత్యధిక స్థానాలు గెలుచుకొని కౌన్సిలర్లే ఛైర్మన్‌ను ఎన్నుకునే విధానం అమలులోకి రానుంది.

గత ఎన్నికలలో ఛైర్మన్ అభ్యర్థి నేరుగా పోటీచేసి ప్రజా ద్వారా ఎన్నికయ్యే వారు ఈ విధానానికి స్వస్తిపలికి కొత్త సంప్రదా యానికి తెరలేపడంతో కౌన్సిలర్లు ప్రాధాన్యత ఏర్పడది కౌన్సిలర్‌లుగా విజయం సాధించినవారే ఛైర్మన్ సీటు జనరల్ కావటంతో ఈ సీటు దక్కించుకోవటానికి పలు పార్టీలకు చెందిన నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు.

# జగన్‌కు మద్దతుగా రాష్ట్ర నాయకుల ప్రయాణం



కొత్తపల్లి : జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర మద్దతు పలికేందుకు రాష్ట్ర నాయకులు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రావు చిన్నారు రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వెంగళ సుబ్బారావు కొత్తపల్లి మండలం కార్యకర్తలతో సహా అధిక సంఖ్యలో పయనం. రావు చిన్నారావు మాట్లాడుతూ 2003 సర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరెడ్డి గారు చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా ఆ రోజు కొత్తపల్లి మండలం నుంచి మేము మరికొంతమంది నాయకులు మద్దతు తెలపడానికి వెళ్ళమని అదేవిధంగా ఈరోజు తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు సేవచేయాలనే దృక్పదంతో జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా శుక్రవారం కలుస్తామని చెప్పారు తన తండ్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరెడ్డి 2003లో పాదయాత్ర చేసి 2004లో సీ.ఎం. అయ్యారని అదేవిధంగా ఈసారి వచ్చే ఎలక్షన్లో 2019లో వైయస్సార్ సి పి అఖండ మెజార్టీతో గెలుస్తుందిజగన్ ముఖ్య మంత్రి కావడం ఖాయమన్నారు.

వెంగళ సుబ్బారావు మాట్లాడుతూ తండ్రి ఆస్తులను పంచుకునే వాళ్ళని పంచుకోవడానికి కొట్టుకునే వాళ్ళని చూశానని కానీ తండ్రి ఆశయాల కోసం ఇంతగా పాటుపడే వ్యక్తి జగన్ ఒకరేనని పేర్కొన్నారు వీళ్లతో పాటు దడాల సుందర్రావు, తోటకూర మారెమ్మ ఎంపీటీసీ, గండేపల్లి సత్యనారాయణ, కొనమరై కామేశ్వరరావు, ఆనల్ గోవిందు, తిప్పన ఎల్లారావ్, తదితరులు అధిక సంఖ్యలో పయనమయ్యారు.

# త్రాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ఆగ్రహం

పిఠాపురం : గొల్లప్రోలు పట్టణ పరిధిలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారంటూ కమీషనర్‌పై పిఠాపురం ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమయంలో స్థానిక ఎస్సీకాలనీకి చెందిన పలువురు మహిళలు గత కొద్ది రోజులుగా తమకు త్రాగునీరు సరఫరా కావడం లేదని, తమ ప్రాంతంలో పైపులైను, వీధి కుళాయిలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమీషనర్ బి.నాగేశ్వరరావును వివరణ కోరగా ఆయన సంతృప్తికరంగా సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. వేసవిలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడానికి సుమారు రూ.5లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. తాను 5 ట్యాంకర్లు ఏర్పాటుచేసి పట్టణపరిధిలో త్రాగునీరు ఎద్దడి ఉన్న ప్రాంతాలలో సరఫరా చేయాలని ఆదేశించినా 1 ట్యాంకర్ మాత్రమే ఏర్పాటు చేయడంతో కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రియల్ 30వ తేదీ నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు రికార్డుల్లో చూపినా అరకొరగా మాత్రమే నీటి సరఫరా చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేసారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ శనివారం నుండి 5 ట్యాంకర్లు ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తామని, ఎస్సీ కాలనీలో రూ. లక్ష వ్యయంతో తాత్కాలికంగా పైపులైను ఏర్పాటు చేస్తామని తెలిపారు. శానిటేషన్ సక్రమంగా నిర్వహించకపోవడంపై ఎ.ఈ లక్ష్మిప్రసన్న పై ఆగ్రహం వ్యక్తం చేసారు. విధుల పట్ల అలక్ష్యం గా ఎవరైనా వ్యవహరిస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ ఛైర్మన్ శిరం మాణిక్యం, వైస్ ఛైర్మన్ పడాల రాంబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదేపల్లి వినీల్ వర్మ, కౌన్సిలర్ వడిశెల నాగమణి, పార్టీనాయకులు బసా సత్యన్నారాయణ, రావూరి సత్యన్నారాయణ, గుండ్ర జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నిఫా వైరస్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

విశాఖపట్నం : కేరళలో నిఫా వైరస్ విజ్రింభిస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యాధి లక్షణాలు, కారణమవుతున్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు మరియు ప్రధాన ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విశాఖలో విమానాశ్రయం ఉన్నందున ఇతర ప్రాంతాలనుంచి వ్యాధి లక్షణాలతో వచ్చే వారిని ముందుగా గుర్తించి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను గుర్తించి ఇతరులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి పట్ల అప్రమత్తతో ఉండాలని ఆదేశించడం జరిగింది. ఈ వ్యాధికి నిర్ధిష్టమైన చికిత్స అందుబాటులో లేని కారణంగా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అవగాహన కలిగే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. నిఫా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కెజిహెచ్‌లో ప్రత్యేకంగా 5 పడకలు కేటాయించారు.




**నిఫా వైరస్ ఎలా వ్యాపిస్తుంది**

గబ్బిలాలు తిని వదిలేసిన పండ్లు తినడం వలన, పందుల నుండి ఇతర జంతువులకు, జంతువుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి మనుషులకు లాలాజలం, మూత్రం తదితర శరీర ద్రవ్యాల ద్వారా వ్యాపిస్తుంది.

**ఎలా గుర్తిస్తారు**

రక్త పరీక్షలు, కండరాలలో వచ్చే మార్పులు, వైరస్ పరీక్షల ద్వారా గుర్తిస్తారు.

**వ్యాధి లక్షణాలు**

జ్వరము, తలనొప్పి, వాంతులు, కండరాలనొప్పి, శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు, మత్తుగా ఉండటం, కొందరిలో మూర్ఛ మరియు మెదడువాపు వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి, 10 నుండి 12 రోజులలో ఈ లక్షణాలు కన్పిస్తాయి, తరువాత రోగి నెమ్మదిగా కోమాలోకి వెళ్ళిపోతారు, బ్రెయిన్ ఫీవర్ వచ్చిందంటే అది అఖరిదశ, తరువాత మరణం సంభవిస్తుంది.

**జాగ్రత్తలు**

జంతువులు, పక్షులు కొరికి వదిలేసిన పండ్లు తినకూడదు, గబ్బిలాలు తిరిగే చోట ఆహార పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి, రోగులకు సేవలు అందించేటప్పుడు తప్పనిసరిగా చేతులకు తొడుగులు, ముఖాలకు మాస్కులు ధరించాలి, నిఫా రోగుల వద్దకు వెళ్లివచ్చిన తరువాత శుభ్రంగా చేతులు కడుగుకోవాలి.

**చికిత్స**

ఈ వ్యాధిని అరికట్టడానికి ప్రత్యేకంగా టీకాలు లేవు, రోగులను విడిగా ఉంచి కృత్రిమ పద్ధతిలో శ్వాస అందించి స్వస్థతకు ప్రయత్నించాలి.

### ఆ గట్టు నుంటావా...ఈ గట్టు కొస్తావా
# ప్రధానోపాధ్యాయుడు చలపతి వినూత్న ప్రచారం



కాకినాడ : నగరాలు...గ్రామాలు తేడా లేకుండా కార్పొరేట్ విద్యకే రెడ్‌కార్పెట్ వేస్తూ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు మొగ్గు చూపుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారింది. విద్యార్థులను ఆకట్టు కొనేందుకు ప్రభుత్వం అనేక పథకాలు,తాయిలాలు పంచే ఏర్పాట్లు చేసినా విద్యార్థుల తల్లిదండ్రులలో మార్పు రావడం లేదు. కనీస వేతనాలు రాని కార్మికులు కూడా తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలలోనే చేర్పించి విద్యనేర్పించేందుకు మొగ్గు చూపడంతో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏటేటా దిగ జారుతుంది. ప్రభుత్వం,ఉపాధ్యాయులు ఎంత ప్రచారం చేసినా విద్యార్థులను వారి తల్లి దండ్రులను ఆకట్టుకోలేక పోతున్నారు. కొన్నిగ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా మారింది. సగటు విద్యార్థి సంఖ్య ఉంటేనే ఆ ప్రభుత్వ పాఠశాలకు మనుగడ ఉంటుంది, లేనిపక్షంలో ఆపాఠశాలను మూసి వేసే దిశాగా జిల్లా విద్యాశాఖ చర్యలకు ఉపక్రమిస్తుంది. దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు తాము పనిచేసే పాఠశాలను నిలబెట్టేందుకు పిల్లి మొగ్గలు వేస్తూ ప్రభుత్వం ఇచ్చే వేసవి సెలవలను కూడా కాదని విద్యార్థులను ఆకట్టుకోవడం...ఉన్నవారిని నిలబెట్టు కొనేందుకు పహారాకాయవలసి వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలల మద్య తేడా తెలియ జేస్తూ విద్యార్థులు వారి తల్లి దండ్రుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు కలిగే ప్రయోజనాలు వివరిస్తూ ఆకట్టు కొంటున్నారు. దీనిలో భాగంగా కాజులూరు మండలం, శ్రీరామ నగర్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న వినూత్న ప్రచారం అందరినీ ఆకట్టు కొంటుంది. ఇటీవలకాలంలో భాగా ప్రచారం పొందిన రంగస్థలం సినిమాలోని ఆగట్టు నుంటావా...ఈ గట్టు కొస్తావా...అంటూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలపతి తన సొంత ఖర్చుతో భారీ ఫ్లెక్సీని ముద్రించి గ్రామం కూడలిలో నిలిపారు.ఈ ఫ్లెక్సీలో ఆగట్టు అంటే...ప్రయివేటు పాఠశాల అని అందులో చదివితే బోలెడంత డబ్బు ఖర్చు అని, ఈ గట్టు అంటే ప్రభుత్వ పాఠశాల అని ప్రభుత్వ పాఠశాలలో చదివితే నాణ్యమైన ఉచిత విద్యతోపాటు ఎన్నో ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వస్తాయని ఆలోచన రేకెత్తించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చలపతి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలుఅమలు చేస్తుందని తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠవాలలో చేర్చిలాభపడాలన్నారు. కార్పొరేట్ ,ప్రయివేటు పాఠశాలలో లాగే చాలా ప్రభుత్వ పాఠశాలలో నేడు ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారని, ఇంగ్లీషు మీడియం మోజుతో ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళనవసరం లేదని పేర్కొన్నారు.

# చిత్రభాను




# నేల టిక్కెట్టు రివ్యూ

ఒకప్పుడు వరుస విజయాలకు కేరాఫ్ అడ్రస్ రవితేజ. ఆయనతో సినిమా చేస్తున్నామంటే దర్శక-నిర్మాతలు ఏ విషయంలోనూ పెద్దగా ఇబ్బంది పడాల్సి వచ్చేది కాదు. మాస్ ప్రేక్షకులతో పాటు, కుటుంబ ప్రేక్షకులను రవితేజ సినిమాలు విశేషంగా అలరించేవి. ఎవరి కెరీర్‌లోనైనా జయాపజయాలు సహజం. అవి రవితేజను పలకరించాయి. అయితే రాజా ది గ్రేట్‌తో మళ్లీ తానేంటో ప్రేక్షకులకు రుచి చూపించారు. అయితే ఆ తర్వాత వచ్చిన టచ్ చేసి చూడు బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం అందుకోలేదు. ఈ నేపథ్యంలో సోగ్గాడే చిన్నినాయనా, రారండోయ్ వేడుక చూద్దాం చిత్రాలతో విజయాలను అందుకున్న కల్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం నేల టిక్కెట్టు. పేరు మాస్‌ను ఆకట్టుకునేలా పెట్టి సినిమాపై ఆసక్తిని రేకెత్తించారు. మరి శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఎలా ఉంది? రవితేజకు మరో విజయం దక్కిందా? కల్యాణ్‌కృష్ణ దర్శకత్వం ఆకట్టుకుందా?





నేల టిక్కెట్టు(రవితేజ) ఓ అనాథ. నలుగురితో కలిసి సంతోషంగా ఉండాలనుకునే రకం. ఎవరినైనా సరే వరుసలు పెట్టి పిలిచేస్తాడు. ఆఖరికి దేవుడినైనా సరే. మరోవైపు ఆదిత్య భూపతి(జగపతిబాబు)కి స్వార్థమెక్కువ. డబ్బుకోసం కన్నతండ్రి(శరత్‌బాబు)ని చంపేస్తాడు. హోంమంత్రి నుంచి ముఖ్యమంత్రి పదవికి ఎదగాలని ఎదురుచూస్తుంటాడు. ఆదిత్య భూపతికి నేల టిక్కెట్టుకి మధ్య ఎలాంటి సంఘర్షణ మొదలైంది. ఆదిత్య అక్రమాలను నేల టిక్కెట్టు ఎలా ఎదుర్కొన్నాడు? అన్నదే కథ.

ఎలా ఉందంటే: సోగ్గాడే చిన్నినాయనా, రారండోయ్ వేడుక చూద్దాం సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నాడు కల్యాణ్ కృష్ణ. ఈ రెండు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు అందుకున్నాయి. అతని నుంచి వచ్చిన మూడో సినిమా ఇదే. కానీ, గత రెండు చిత్రాల నైపుణ్యం వాటిల్లో చూపించిన ప్రతిభ నేల టిక్కెట్టులో కనిపించకపోవడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. కథలో కొత్తదనం లోపించింది. మంచికీ చెడుకీ మధ్య యుద్ధం ఎన్నో ఏళ్లుగా చూస్తున్నదే. ప్రతి సినిమాలోనూ అదే పాయింట్ ఉంటుంది. అదే కథను ఎంత కొత్తగా చూపించాం అన్నదే కీలకం. కానీ, కల్యాణ్ అటు వైపుగా ఆలోచించలేదు. చుట్టూ జనం, మధ్యలో మనం అనే కాన్సెప్ట్ జనరంజకంగా తీయొచ్చు. పైగా రవితేజ లాంటి కథానాయకుడు దొరకడం కల్యాణ్‌కు కలిసొచ్చిన విషయం. అయితే కాన్సెప్ట్‌ని, రవితేజలోని బలాలను దర్శకుడు సరిగ్గా వాడుకోలేదనిపిస్తుంది. కథ ప్రారంభం నుంచి సన్నివేశాలు నడుస్తాయింటాయి కానీ, వాటికి అసలు కథకు సంబంధం ఉందా లేదా? అన్నది మాత్రం ప్రేక్షకుడికి అంతుచిక్కదు.

ద్వితీయార్థం కూడా ఇలాగే ఉంది. లెక్కకు మించి సన్నివేశాలు, ఫ్రేమ్ పట్టనంత నటీనటులు ఉన్నా ఒక్క సందర్భంలోనూ ప్రేక్షకుడు కథలో లీనమవ్వలేడు. రవితేజ ఎనర్జీ, అతను అందించే వినోదం అక్కడక్కడా అప్పుడప్పుడూ ప్రేక్షకుల్లో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. కానీ, అదే టెంపోను చివరి వరకూ కొనసాగించలేకపోయాడు దర్శకుడు. ద్వితీయార్థంలో మరింత గందరగోళం కనిపించింది. కథను ఎలా ముగించాలో తెలియక సన్నివేశాలను పొడిగించుకుంటూ వెళ్లాడు. పతాక సన్నివేశాల్లో ప్రతి నాయకుడు కూడా మారిపోవడం మరింత మెలో డ్రామాగా అనిపిస్తుంది. పాటలు, సందర్భానుసారంగా లేకపోవడంతో పాటు వాటిలో మెరుపు తగ్గడంతో అవి కూడా స్పీడు బ్రేకర్లలాగే పనిచేస్తాయి.

ఎవరెలా చేశారంటే: రవితేజ ఎప్పటిలాగే హుషారుగా కన్పించడానికి ప్రయత్నించారు. ఆయనొక్కడే సినిమాను నెట్టుకురావడానికి శతవిధాలా ప్రయత్నించారు. కానీ, కథలో పాత్రలో బలం లేకపోవడంతో ఆయన కూడా ఏమీ చేయలేకపోయారు. మాళవిక శర్మకు ఇదే తొలి చిత్రం. చూడ్డానికి బాగానే ఉన్నా రవితేజతో పాటు ఆమె కెమిస్ట్రీ అంతగా పండలేదనే చెప్పాలి. జగపతిబాబు మరోసారి ప్రతినాయకుడి పాత్రలో కన్పించారు. ఆయన పాత్రని డీల్ చేసిన విధానం సరిగ్గా లేదు. సీనియర్ నటులు చాలా మంది ఉన్నా, వాళ్లను దర్శకుడు సరిగ్గా ఉపయోగించుకోలేదు. బ్రహ్మానందం పాత్రకు ఒక్క డైలాగు లేకపోవడం ఇందుకు అద్దం పట్టింది. శక్తినాథ్ సంగీతంలో మెరుపు తగ్గింది. ఫిదాకు సంగీతం అందించి ఈ దర్శకుడేనా అనిపించింది. పాటలేవీ చెవికి ఇంపుగా అనిపించలేదు. దరువు ఎక్కువగా అనిపించింది. సాహిత్యం కనిపించలేదు. బడ్జెట్ పరిమితుల వల్లో ఏమో కానీ, సినిమాను చుట్టేసిన ఫీలింగ్ కలుగుతుంది. కల్యాణ్ బలమైన కథను రాసుకోవాల్సింది. దాన్ని తీర్చిదిద్దడంలో నైపుణ్యం కొరవడింది. దర్శకుడిగానే కాదు రచయితగానూ ఇంకా కసరత్తులు చేస్తే బాగుండేది.



---

# అమ్మమ్మగారిల్లు రివ్యూ



'ఛలో' సినిమాతో హిట్ అందుకున్న హీరో నాగశౌర్య ఈ సారి ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అమ్మమ్మగారిల్లు'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. 2009లో వచ్చిన 'ఓయ్' తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న హీరోయిన్ షామిలీ ఈ సినిమా ద్వారా తెలుగులో హీరోయిన్‌గారీ ఎంట్రీ ఇచ్చింది. సుందర్ సూర్య దర్శకత్వం వహించిన ఈ సినిమాపై టీజర్, ట్రైలర్ విడుదలైనప్పటి నుండే ఒక పాజిటివ్ బజ్ ఏర్పడింది. ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మమ్మగారి ఇల్లు అనేది ఒక మధుర జ్ఞాపకం. ఆ తీపి జ్ఞాపకాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే విధంగా ఈ సినిమా ఉంటుందనే అంచనాలు ఏర్పడ్డాయి. మరి సినిమా ఏ మేరకు ప్రేక్షకులను అంచనాలను రీచ్ అయింది అనేది రివ్యూలో చూద్దాం. పిఠాపురంలో పేకేటి రంగారావు(చలపతిరావు) 100 ఎకరాల ఆసామి. ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్లతో సంతోషంగా ఉండే కుటుంబం. అయితే రంగారావు పెద్ద కొడుకు బాబూరావు(రావు రమేష్)కు ఆస్తి పంచుకుని ఆ డబ్బుతో సిటీకి వెళ్లి ఏదైనా వ్యాపారం చేసుకోవాలని ఉంటుంది. ఆస్తి పంచమని అడుగుతాడు. అయితే రంగారావుకు ఇది ఇష్టం ఉండదు. ఈ క్రమంలో జరిగిన వాదనలో తన బావ(సుమన్)పై చేయిచేసుకుంటాడు బాబూ రావు. అల్లుడిని తన కొడుకు అవమానించడాన్ని భరించలేక రంగారావు మనస్థాపంతో చనిపోతాడు. ఆస్తి కోసం తండ్రి చావుకు కారణమయ్యాడని ఊర్లో అంతా అనడంతో కోపంతో ఈ ఆస్తి వద్దు, ఈ కుటుంబంతో సంబంధం వద్దు అంటూ బాబు రావు తన భార్య, కూతురుతో కాకినాడ వెళ్లిపోతాడు. తర్వాత మిగిలిన కొడుకులు, కూతుళ్లు ఎవరి దారి వాళ్లు చూసుకుని వివిధ ప్రాంతాల్లో సెటిలైపోతారు. ఊర్లో రంగారావు భార్య సీతమ్మ (సుమిత్ర) ఒంటరిగా ఉండిపోతుంది. పంతాలు, పట్టింపులు, వ్యాపారాలు, ఉద్యోగాల్లో పడి అంతా ఇంటి మొహం చూడటమే మానేస్తారు. కనీసం తండ్రికి పిండం పెట్టడానికి కూడా ఎవరూ రారు. తన కొడుకులు, కూతుళ్లు, మనవళ్లు తనను చూడటానికి వస్తారని ఎదురు చూసీ చూసీ సీతమ్మ అలిసి పోతుంది. తన ఆరోగ్యం కూడా పాడవ్వడంతో ఆస్తులు పంచితే వాటిని తీసుకోవడానికైనా అంతా తనను చూడటానికి వస్తారని ఆశ పడుతుంది. ఈ విషయమై అందరికీ కబురు పెడుతుంది. ఆస్తి పంపకం అనగానే అంతా ఎగేసుకుని వస్తారు. ఒక్కరోజులో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఇక్కడి వరకు వచ్చిన వారు కనీసం తనతో నాలుగురోజులు కూడా ఉండటం లేదనే అమ్మమ్మ మనసులోని బాధను అర్థం చేసుకున్న మనవడు సంతోష్ (నాగ శౌర్య) వారిలో మార్పు తేవడానికి ఏం చేశాడు? వారి బాధ్యతను వారు తెలుసుకునేలా ఎలాంటి ప్లాన్స్ వేశాడు అనేది తెరపై చూడాల్సిందే. సీతమ్మ మనవడు సంతోష్ పాత్రలో నాగ శౌర్య సూపర్బ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఎమోషన్ సీన్లలో చాలా నేచురల్ గా నటించాడు. కుటుంబం మొత్తాన్ని కలిపి అమ్మమ్మ ముఖంలో సంతోషం చూడటానికి నాగ శౌర్య చేసే ప్రయత్నాలు ప్రేక్షకులను మెప్పిస్తాయి. అంజలి చిత్రంతో బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న షామిలి.... ఆ మధ్య ఓయ్' సినిమా ద్వారా హీరోయిన్ గా తెరంగ్రేటం చేసింది. అయితే లుక్ పరంగా, పెర్ఫార్మెన్స్ పరంగా ఆకట్టుకున్నది. కథ అంతా నాగశౌర్య మీదే నడవడం, మిగితా పాత్రలకు కూడా ప్రాధాన్యం ఉండటంతో షాలిని పాత్రను కొంత నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తుంది. గ్లామర్‌కు స్కోప్ లేకపోవడం షామిలి ఫ్యాన్స్‌కు కొంత నిరాశే. సినిమా ఏదైనా అందులో ఒక విలన్ షేడ్స్ ఉన్న పాత్ర ఉండాల్సిందే. ఆ బాధ్యత ఈ చిత్రంలో రావు రమేష్ చేపట్టారు. రావు రమేష్ పెర్ఫార్మెన్స్ పరంగా అదరగొట్టారు. శివాజీ రాజా, సుధ, హేమ, పోసాని, సుమన్ తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు. హీరో పక్కన ఉండే కమెడియన్ పాత్రలో శకలక శంకర్ అక్కడక్కడ నవ్వులు పూయించాడు. టెక్నికల్ అంశాల పరంగా చూస్తే ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ అందించిన సినిమాటోగ్రఫీ మేజర్ ప్లస్ పాయింట్. కళ్యాణ కోడూరి అందించిన పాటలు, సాయి కార్తీక్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ బావుంది. జెపి ఎడిటింగ్ ఇంకాస్త షార్ప్ గా ఉంటే బావుండేది. సుందర్ సూర్య దర్శకత్వం బావుంది. కథలో ఎక్కడా కూడా ఎమోషన్స్ డౌన్ కాకుండా చివరి వరకు దాన్ని మెయింటేన్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ఎజ్ లాక్ గేమ్ సీన్ ప్రేక్షకలను బాగా ఎంటర్టైన్ చేస్తుంది. అయితే స్క్రీన్ ప్లే విషయంలో ఇంకాస్త శ్రద్ధ పెడితే బావుండేది. కొన్ని చోట్ల సినిమా కాస్త బోరింగ్ అనిపిస్తుంది. ఆ గ్యాపును కాస్త వినోదాత్మకంగా ప్లాన్ చేస్తే సినిమా మరింత బావుండేది. సినిమా కాన్సెప్ట్ పాతగా, రోటీన్ గా అనిపించినా..... ఆయా సీన్లలో దర్శకుడు కోపం, నవ్వులు, భావోద్వేగం లాంటి ఎమోషన్లు పండించడంలో సక్సెస్ అయ్యాడు. సినిమాలో రెండు మూడు చోట్లు ప్రేక్షకులు సైతం భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకునే విధంగా సీన్లు చిత్రీకరించిన విధానం బావుంది.



# మహేష్ సినిమాకు అడ్డుగా ఆ నిర్మాత..



భరత్ అనే నేను చిత్రంతో సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అందుకున్నాడు. ఈ చిత్రం 100 కోట్లకు పైగా షేర్ సాధించింది. మహేష్ ముఖ్యమంత్రిగా నటించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకుంది. దీనితో తదుపరి చిత్రం విషయంలో మహేష్ బాబు పెద్ద ప్లాన్ తో ముందుకు సాగుతున్నాడు. తనకోసం రెండేళ్లకుపైగా ఎదురుచూస్తున్న వంశీ పైడిపల్లి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. భారత్ అనే నేను చిత్రంతో మహేష్ సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. మహేష్ ఈ చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచాడు. బలమైన సందేశంతో పాటు కమర్షియల్ అంశాలు కూడా ఈ చిత్రంలో ఉండడంతో భారీ విజయం సాధించింది. తన తదుపరి చిత్రం ఇంతకు మించేలా ఉండలని మహేష్ భావిస్తున్నాడు. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందనున్న మహేష్ తదుపరి చిత్రం జూన్ నుంచి పట్టాలెక్కనుంది. దిల్ రాజు, అశ్విని దత్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించనున్నారు. ఆ అడ్డంకి తొలగిపోతుందా మహేష్, వంశీ పైడిపల్లి చిత్రానికి అడ్డుగా ఓ నిర్మాత ఉన్నారు. పీవీపీ నిర్మాణంలో మహేష్ బాబు బ్రహ్మోత్సవం చిత్రం చేసిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం మహేష్ అభిమానులని సైతం నిరాశ పరిచింది. దీనీతో పీవీపీ నిర్మాణంలో వంశి పైడిపల్లి దర్శకత్వంలో సినిమా చేయడానికి మహేష్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. వివాదం మొదలైంది కానీ ఆ ఒప్పందం అతిక్రమించి మరో నిర్మాణ సంస్థలో మహేష్, వంశి పైడిపల్లి సినిమా చేస్తున్నారని పీవీపీ నోటీసులు పంపారు. ఈ వ్యవహారం తేలేవరకు ఈ చిత్రం ప్రారంభం కావడానికి వీల్లేదంటూ కోర్టునుంచి స్టే తెచ్చుకున్నారు. పీవీపీకి వాటా ఈ వివాదంలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పీసీపీని ఈ చిత్రంలో భాగస్వామిగా చేర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావలసిఉంది.

# ప్రతినెలా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

**జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులకు కలెక్టర్ అభినందన**



విశాఖపట్నం: రోడ్డు ప్రమాదాలను తగ్గించి, మరణ శాతాలను తగ్గించే విధంగా కృషి చేస్తున్న జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2016 సంవత్సరంతో పోలిస్తే 2017వ సంవత్సరంలో జిల్లాలో యాక్సిడెంట్లు మరియు డెత్స్ మైనస్ 21 శాతానికి తగ్గించడానికి కృషి చేసి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపి రాష్ట్ర ముఖ్య మంత్రిచే అవార్డును జిల్లా కమిటీ తరపున అందుకున్న డిటిసి వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ ట్రోఫీని కమిటిలో వున్న సభ్యులందరికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఏ జిల్లాలోను లేని విధంగా ప్రతీనెలా క్రమం తప్పకుండా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తూ కమిటీ సభ్యులు అందరూ హాజరై ప్రమాదాల నియంత్రణకు చేపట్టవలసిన అంశాలపై చర్చించడం ముదావహం అన్నారు.



జిల్లాలో నేషనల్ హైవేస్, ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, జివియంసి, ఉడాశాఖలు ద్వారా చేస్తున్న పనులను వేగవంతం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లింకర్స్, సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు, డివైడర్లు, సైనేజస్ బోర్డులను ఏర్పాటు చేయాలని, భీమిలి, నర్సీపట్నం మధ్య రోడ్ల నిర్మాణాలను మొదలుపెట్టి పనులను వేగవంతం చేయాలన్నారు.

కన్వీనర్, డిటిసి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు మరియు అమలు చేస్తున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో 183 ప్రమాదాలు జరగగా 59 మరణాలు, 177మంది క్షతగాత్రులకు గాయాలు సంభవించాయని అన్నారు.

ఈ సమావేశంలో జివియంసి కమిషనర్ హరినారాయణన్, ఎస్‌పి.రాహుల్‌దేవ్‌శర్మ, నాగేంద్ర కుమార్, ఖాన్, ఎం.సుధేష్‌కుమార్, ప్రభాకర్, జివియంసి, పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇలు, విజయకుమార్, వేణుగోపాల్, మురళీకృష్ణ, కృష్ణకుమారి, నేషనల్ హైవేస్, వైద్య ఆరోగ్యశాఖ, ట్రాన్స్‌కో, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27న డిజిటల్ మార్కెటింగ్‌లో మెళుకువలపై

# ద చెక్ ఔట్ అవగాహన సదస్సు

- హాజరుకానున్న నగరంలోని ప్రముఖ వ్యాపారులు
- ఇంటర్నెట్ సాంకేతికతోనే మరింత వ్యాపారాభివృద్ధి
- డిజిపెర్ఫార్మ్ సెంటర్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు వెల్లడి



విశాఖపట్నంః ప్రత్యేక రిటైల్ వ్యాపారస్థులకు ఇంటర్నెట్ సాంకేతికతో డిజిటల్ మార్కెటింగ్‌లో మెళుకువలు, అవగాహన సదస్సును ఈ నెల 27వ తేదీన నగరంలోని డైమండ్ పెరల్స్ హొటల్‌లో ద చెక్ ఔట్ పేరుతో సదస్సును నిర్వహిస్తున్నట్లు డిజిపెర్ఫార్మ్ సెంటర్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం డిజిపెర్ఫార్మ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్‌పై దేశంలోనే నెం. 1 ప్రత్యేక శిక్షణా సంస్థ అయిన డిజిపెర్ఫార్మ్ విశాఖపట్నంలో రిటైల్ వ్యాపారస్థులకు ఆన్‌లైన్‌లో వ్యాపార విస్తరణకు సంబంధించిన మెళుకువలు, అవకాశాలు ఇంటర్నెట్ సాంకేతికతో మరింత వ్యాపారాభివృద్ధికి సంబంధించిన పలు విషయాల మీద ప్రత్యేక శిక్షణ మరియు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ అవగాహన సదస్సుకు నైపుణ్యత కలిగిన డిజిపెర్ఫార్మ్ శిక్షణాధికారి ఢిల్లీనుండి ఈ నెల 27వ తేదీన విశాఖకు వస్తున్నారని తెలియజేశారు.ఉదయం 10 గంటల నుండి 1 గం.వరకు శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు ఏ.యు. ఉపకులపతి ప్రొ. నాగేశ్వరరావు, ఏ.పి. ఛాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం ప్రెసిడెంట్ జి. సాంబశివరావు, సిఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ ముఖ్య అతిధులుగా హాజరౌతారని వెంకటేశ్వరరావు తెలియజేశారు.

అలాగే నగరంలో డైరెక్ట్ మార్కెటింగ్ చేస్తూ ఇప్పుడిప్పుడే ఆన్‌లైన్ మార్కెటింగ్‌లోకి ప్రవేశిస్తున్న వివిధ వ్యాపార సంస్థల దిగ్గజాలు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిజిపెర్ఫార్మ్ ట్రైనింగ్ హెడ్ సౌమ్యరాజన్, సెంటర్ కోడైరెక్టర్ షణ్ముఖ ప్రసాద్, సెంటర్ మేనేజర్ ఎం. రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబుకు అంత దమ్ము, ధైర్యం లేవు



విజయవాడ : అధికారం కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం ఏపీ చంద్రబాబుకే అలవాటేనని, ఎందుకంటే 46 ఉప ఎన్నికలకు సింగిల్‌గా వెళ్లి చిత్తుగా ఓడిపోయారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాంబు అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకుని విజయం సాధించారని, కానీ ఇప్పుడు అవే పార్టీలు చంద్రబాబు తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా విజయవాడలో శుక్రవారం అంబటి మీడియాతో మాట్లాడారు. కొత్త పొత్తుల కోసం ప్రస్తుతం చంద్రబాబు వెంపర్లాడుడుతున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఎక్కువగా ఏదో ఓ పార్టీతో పొత్తుతోనే విజయాలు సాధిస్తోంది. సింగిల్‌గా పోటీ చేసే దమ్ము, ధైర్యం లేని వ్యక్తి చంద్రబాబు. అందుకే 1999, 2004 ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు.. 2009లో వామపక్షాలు, టీఆర్‌ఎస్‌తో, తిరిగి 2014 ఎన్నికల్లో బీజేపీతో మళ్లీ జత కట్టడం నిజం కాదా. అధికారం కోసం ఏ గడ్డి అయినా కరవడం చంద్రబాబుకు అలవాటే. దేశంలో ఏ పార్టీతోనూ చంద్రబాబు నిజాయితీగా పొత్తు పెట్టుకోలేదు. చంద్రబాబుతో కలిసే ఏ పార్టీ అయినా మసి అవ్వాల్సిందే. చంద్రబాబు తన అవినీతి మకిలిని పొత్తు పెట్టుకున్న పార్టీకి, నేతలకు అంటిస్తారు. చంద్రబాబు ఎంత గగ్గోలు పెట్టినా ఆయనతో ఎవరూ కలవరు. జూన్ 2 నుంచి 8 వరకు నవనిర్మాణ దీక్షలు చేస్తానని చంద్రబాబు చెబుతున్నారు. తన ప్రసంగాలతో ప్రజలకు సుత్తి కొట్టడం చంద్రబాబుకు ఆనవాయితీగా మారింది. నవ నిర్మాణ దీక్ష ఎందుకు? అసలు రాజధానిలో ఏం నిర్మించారు. మీరు సాధించిన అభివృద్ధి ఏంటి. ప్రజలను మభ్య పెట్టడానికే మీ నవ నిర్మాణ దీక్షలు. చంద్రబాబు నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో అబద్దాలపై అబద్దాలు చెప్పడం మాత్రమే అలవాటు అయిందంటూ అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

అన్నీ అమ్ముకున్నారు ఇసుక, మట్టి, రాజధాని భూములను అమ్ముకున్నారు. ఫ్యూచర్ గ్రూప్, రిలయన్స్ కలిసి చౌక ధర దుకాణాలకు సరుకులు అందిస్తాయని ఏపీ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఫ్యూచర్ గ్రూప్ చంద్రబాబుకు చెందిన హెరిటేజ్‌లో వాటాలు కలిగి వుంది. ఇంకా పాలన చేయడానికి చంద్రబాబుకు ఏడాది సమయం ఉంది. కనీసం ఇప్పుడయినా ప్రజల కోసం చంద్రబాబు పనిచేస్తే మంచిది. కులం పేరుతో అందరినీ విభజిస్తున్నారు. చివరకు దేవుడికి కూడా కులం ఆపాదిస్తారా అని అంబటి రాంబాబు ప్రశ్నించారు.

# మెట్రో మూడో దశ : కేటీఆర్

హైదరాబాద్ : ఘన వ్యర్థాల నిర్వహణలో అన్ని రాష్ట్రాల రాజధానుల్లో హైదరాబాద్ ప్రథమ స్థానం దక్కించుకుందని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. నగరంలో మురుగు నీరు, వరద నీటి కాలువలను పునరుద్ధరిస్తామని చెప్పారు. నగరంలోని 54 నాలాలకు వికేంద్రీకరణ పద్ధతిలో ఒక్కొక్క నాలాకు ఒక్కో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ నది సుందరీకరణ కోసం రూ.1600 కోట్లు వెచ్చించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నిజాంపేట్‌లో శుక్రవారం (మే 25) జీహెచ్‌ఎంసీ నిర్వహించిన మన నగరం కార్యక్రమంలో ఆమన పాల్గొన్నారు. నగరంలో చేపట్టే అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ చర్యలను కేటీఆర్ వివరించారు.



హైదరాబాద్ వాసులకు సంతృప్తికర స్థితిలో తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని కేటీఆర్ తెలిపారు. నీటి సరఫరా కోసం పాత పైపులైన్లను తీసేసి కొత్తవి ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశ్వనగరం కావాలంటే అన్ని మౌలిక వసతులు ఉండాలని, పేదల బస్తీల నుంచి అధునాతన కాలనీల వరకు అన్నింటా సమగ్ర అభివృద్ధి ఉండాలని కేటీఆర్ అన్నారు.

**ఇకపై ట్రాఫిక్ ఉల్లంఘనలకు భారీ జరిమానా..**

నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామని కేటీఆర్ తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు భారీ జరిమానాలు విధిస్తామని చెప్పారు. మూడో దశ మెట్రోను అక్టోబర్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. నగరంలోని 3800 ఆర్టీసీ బస్సుల స్థానంలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తామని కేటీఆర్ చెప్పారు.






ఈ నెల 27న కళా హస్పటల్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

- 50 మంది నిష్ణాతులైన వైద్యులు హాజరౌతారు
- అత్యాధునిక వైద్య పరికరాలతో ఉచిత వైద్యం
- ప్రతీ ఒక్కరూ వినియోగించుకోండి
- కళా హస్పటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి



మాధవధార : మానవ సేవయే మాధవ సేవ అసోషియేషన్, కళా హస్పటల్ సంయుక్తంగా ఈ నెల 27వ తేదిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కళా హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పివి. రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ మాధవ యువజన సమాజం అవరణలో ఉన్న అడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాధవధారలో గల శ్రీ మాధవ యువజన సమాజం గ్రంథాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అత్యాధునిక వైద్య పరికరాలతో రోగులకు వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు. షుగర్, బిపి, ఈసిజి పరిక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిద విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు ఈ వైధ్య శిభిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, పిల్లల వైధ్య నిపుణులు డా. పేడాడ జగధీశ్వరరావు, సమాజం కార్యదర్శి సనపల అప్పలస్వామి, అసోషియేసన్ అధ్యక్షుడు సనపల రామన్న, సనపల భానుప్రకాష్, ఎం.కోదండరామ్, సనపల జయకృష్ణ, ధనుంజేయస్వామి, శ్రీకాంత్, గొల్లపల్లి లక్ష్మరావు, కె.రవికుమార్, సిహచ్.మురళీకృష్ణ, కె.చంద్రపాణి తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com